# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కుంకుమార్చన

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా నాల్గవ రోజు లక్ష బిల్వార్చన కుంకుమార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామికి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభిషేక గురుకుల రాజేష్ గురుకుల్, వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.




18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 24 నవంబర్ 2024 | పేజీలు 10


# కుప్పం మున్సిపల్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ?



- అధినేత మదిలో త్రిలోక్ భాగ్యలక్ష్మి
- తమకే చైర్మన్ పదవి దక్కుతుందని టీడీపీ కౌన్సిలర్లు తమకు తామే ప్రచారాలు
- స్థానిక నాయకులు యువనేత ప్రతాప్ వైపు
- సంఖ్యాపరంగా వైసీపీదే మెజార్టీ
- చైర్మన్ పదవిపై కుప్పం ప్రజల్లో ఊహాగానాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ రాజీనామా చేయడంతో పదవి ఎవరికి దక్కేను అని ఇటు నాయకుల్లోనూ, అటు జనంలోనూ సర్వత్ర ఉత్కంఠత రేపుతుంది. గత నెల వరకు చైర్మన్ అభ్యర్థిగా కొనసాగిన వైసీపీ నేత డాక్టర్ సుధీర్ ఈనెల మొదటివారంలో చైర్మన్ పదవికి 16వవార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిత్వానికీ రెండిటికీ ఏక కాలంలో రాజీనామా చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు. దీంతో చైర్మన్ పదవి ఖాళీ అయింది. అటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో వైసీపీలోని ఐదు మంది కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. అందులో 24వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ అలీ తిరిగి సొంత గూటికి వైసీపీకి చేరుకున్నారు. దీంతో సంఖ్యాపరంగా టీడీపీకి 10, వైసీపీకి 15అయ్యింది. ఈ నేపథ్యంలో టిడిపి చైర్మన్ పదవి దక్కించుకోవడం కష్టమే.. అయినప్పటికీ ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ పదవి దక్కించుకొని అధినేత నియోజకవర్గంలో తమ పట్టు నిలుపుకోవాలని టీడీపీ విశ్వ ప్రయత్నాలు చేస్తుంది.

**అధినేత మదిలో త్రిలోక్ భాగ్యలక్ష్మి...** సీనియర్ నేత, కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ కన్వీనర్ అయిన త్రిలోక్‌నాయుడు ఎన్నికల ముందు పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన చేపడుతుండగా రోడ్డు ప్రమాదానికి గురై అచేతనస్థితికి చేరుకున్నారు. దీంతో అధినేత ఎలాగైనా త్రిలోక్ కుటుంబానికి పదవి ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. జరిగిన మున్సిపల్ ఎలక్షన్‌లో చైర్మన్ అభ్యర్థిగా త్రిలోక్ నాయుడు 24వ వార్డులో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. పార్టీసేవలు, అతని ఆరోగ్య పరిస్థితిలో దృష్టిలో ఉంచుకొని వారి కుటుంబ సభ్యుల్లో భాగ్యలక్ష్మికి పదవిఇవ్వాలని అధినేత చంద్రబాబు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి ఇటీవల కొంతమంది టీడీపీ నాయకులు బాబును కలిసి తమకు పదవి ఇవ్వాలని కోరడంతో బాబు సున్నితంగా తిరస్కరించారని సమాచారం. ఈ పరిణామాలన్నీ గమనిస్తే త్రిలోక్ భార్య భాగ్యలక్ష్మికే చైర్మన్

మిగతా 2లో

# గ్రామాల్లో బెల్ట్‌షాపుల జోరు..!

- బెల్ట్‌పై కొరవడిన నిఘా..
- యథేచ్ఛగా అనధికార విక్రయాలు
- బాటిల్‌పై అదనంగా రూ.50బాదుడు
- చోద్యం చూస్తున్న అధికారులు

ఏరులై పారుతున్న మద్యం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తెల్లవారక ముందే మద్యం సేవించే మందుబాబులు ఎక్కువయ్యారు. ఇదే బెల్ట్ వ్యాపారానికి మార్గమైంది. విచ్చలవిడిగా బెల్ట్ వ్యాపారం చేసే వారి సంఖ్య ఎక్కువైంది. యథేచ్ఛగా అనధికార విక్రయాలు సాగుతున్నాయి. ఒక్కో బాటిల్‌పై అదనంగా రూ.50లు బాదేస్తున్నారని మందు బాబులు గగ్గోలు పెడుతున్నారు. చేసేదేమీ లేక కొనాల్సివస్తుందని వాపోతున్నారు. ఊరూరా బెల్ట్ షాపులు ఉన్నా, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోక చోద్యం చూస్తున్నారనే అరోపణలు విన్పిస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు 'బెల్ట్' తీస్తారా అనేసందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సూళ్లూరుపేట పట్టణంలోని చుట్టుపక్క పల్లెల్లో గ్రామాల్లో మద్యం ఏరులై పారు తోంది. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ కావలసినంత మద్యం దొరుకుతోంది. వైన్, బార్ షాపుల్లో సమయం ప్రకారం మద్యం లభ్యమవుతుండగా బెల్టుషాపుల్లో 24గంటలు అందుబాటులో ఉంటోంది. ఎప్పుడంటే అప్పుడు..ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్ షాపుల మాదిరి ఇళ్లలోనే లభ్యం అవు తోంది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతోంది. సూళ్లూరుపేట పట్టణంలోని చుట్టుపక్క పల్లెల్లో బెల్ట్‌షాపుల దందాజోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు రాత్రింబవళ్లు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణా లు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు పల్లెలు, పట్టణాలనే తేడా లేకుండా మద్యం

మిగతా 4లో

# విద్యార్థులకు అసెస్మెంట్ కార్డుల పంపిణీని విజయవంతం చేయండి

- పాఠశాలలో విద్యా విధానం, సమస్యలపై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అభిప్రాయ సేకరణ చేపట్టండి
- కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పాఠశాలలో విద్యార్థులకు అసెస్మెంట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంఈఓలు, తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మెగాపేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహణపై జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా సచివాలయం నుండి డిఈఓ వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణా రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి రాజ్యలక్ష్మిలతో కలసి మున్సిపల్ కమిషనర్లు, ఎంఈఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన జరుగుతున్నదని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేలా మెరుగైన బోధన విధానం ఉండాలని తెలిపారు. బోధన విధానం పర్యవేక్షణలో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, హాస్టల్ విద్యార్థికి అసెస్మెంట్ కార్డులు ప్రభుత్వం ద్వారా అందుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానించి కార్డులను అందించాలన్నారు. జిల్లా స్థాయి నుండి మండల స్థాయికి కార్డుల పంపిణీ ఉంటుందని, పాఠశాలలకు కార్డులు అందిన తరువాత విద్యార్థుల వివరాలను ఉపాధ్యాయులు కార్డుపై నమోదు చేయాలన్నారు. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లు పాఠశాల స్థాయిలో హెచ్ఎంలు బాధ్యత తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విద్యార్థుల అసెస్మెంట్ కార్డులపై ప్రభుత్వ రాజముద్ర తప్ప మరే ఫోటో ముద్రించబడదన్నారు. కార్యక్రమానికి తల్లిదండ్రులను పాఠశాలలకు ఆహ్వానించాలని



మిగతా 2లో



# నారావారిపల్లిలో పులివర్తి నాని ఏర్పాట్ల పరిశీలన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 28న నారావారిపల్లెలో నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా ప్రజలు తరలి రానున్న నేపథ్యంలో దానికి తగ్గట్టుగా ఏర్పాట్లను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న పులివర్తి నాని శనివారం విజయవాడ నుండి నేరుగా నారావారిపల్లెకు చేరుకుని అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను నాయకులతో కలిసి పరిశీలించారు. కర్మ క్రియలకు హాజరయ్యే వారికి వాహన పార్కింగ్, తాగునీరు, భోజన వసతి వంటివి జాగ్రత్తగా చేయాలని నాయకులకు పులివర్తి నాని దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లు చేస్తున్న ప్రాంతాన్ని నియోజకవర్గ స్థాయి నాయకులతో కలిసి కలియతిరిగి వారికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అసెస్మెంట్ కార్డుల పంపిణీని విజయవంతం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలో విద్యా విధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం విధానం, తాగునీరు, పారిశుద్ధ్యం, రక్తహీనత, తదితర సమస్యలను అడిగి తెలుకోవాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అభిప్రాయ సేకరణ చేసి సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని, ఎంఈఓలతో పాటు తహశీల్దార్, ఎంపిడిఓలు కూడా పాల్గొనాలని, సచివాలయ సిబ్బందిని కూడా బాగస్వామ్యం చేయాలన్నారు. పూర్వ విద్యార్థులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించ వచ్చన్నారు. వైద్య శాఖ ద్వారా రాష్ట్రీయ బాల స్వస్థ కింద విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, కార్యక్రమ సందర్భంగా మెడికల్ కార్డులను అందించడం జరుగుతుందని, ఈ విషయంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపిడిఓలు పాఠశాలను మ్యాపింగ్ చేసి ప్రజా ప్రతినిధులకు పాఠశాలలో జరిగే కార్యక్రమాల సమాచారం అందించాలన్నారు. పాఠశాల స్థాయిలో పేరెంట్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన. శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తిరుమల తిరుపతి దేవస్థాన దర్శనం కొరకు విచ్చేశారు. వారికి రేణిగుంట విమానాశ్రయం లో తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం సుబ్బయ్య. రాష్ట్ర ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి ఆవులు మడుగు కళావతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# ఓటు హక్కుపై అవగాహన సదస్సు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం పరిధిలోని గోకుల




క్రిష్ణ ఇంజనీరింగ్ కాలేజీలో సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో శనివారం ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 18 సం నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లగా నమోదు చేసుకోవాలని స్వీప్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు సూళ్లూరుపేట నియోజక వర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు బియల్‌ఓలు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట తహసిల్దార్ ' నరిసింహారావు ' కాలేజి ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులు 'రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృత శాఖ బిఓఎస్ చైర్‌పర్సన్‌గా గుండ్లపల్లి శిరీష

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంస్కృత శాఖ అధ్యాపకురాలు ఆచార్య గుండ్లవల్లి శిరీష బిఓఎస్ చైర్ పర్సన్ గా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆమెకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు నియామక పత్రాన్ని అందజేశారు. ఇదివరకే వర్సిటీ సంస్కృత శాఖ అధిపతిగా, వర్సిటీ నుంచి ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయా సంస్కృత శాఖకు బిఓఎస్ చైర్పర్సన్ గా, సింహపురి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయానికి సంస్కృత శాఖ బిఓఎస్ సభ్యురాలుగా, వర్సిటీ మహిళ హాస్టల్లో వార్డెన్‌గా పదవులు నిర్వహించారు. ఇప్పటి వరకు దాదాపు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో



నాలుగు పుస్తకాలు, 35 పరిశోధన పత్రాల ప్రచురణ, వివిధ సదస్సులలో 75 పత్ర సమర్పణలు చేసి ఉన్నారు. ఆమె ఇప్పటికీ మూడు పీహెచ్డీ డిగ్రీలకు, ఒక ఎంఫిల్ డిగ్రీకి మార్గదర్శకత్వం వహించి ఉన్నారు. ఆమెకు మొదటిసారిగా బిఓఎస్ చైర్పర్సన్‌గా నియామకం కావడాని వర్సిటీలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం

### సంబరాలు చేసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించినందుకు పలమనేరు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య నాయుడు ఆధ్వర్యంలో చెన్నై బెంగళూరు జాతీయ రహదారి వద్ద శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ లో టపాకాయలు పేల్చి సంబరాలను చేసుకున్నారు. తాతయ్య నాయుడు మాట్లాడుతూ మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ఫలితాలలో మొత్తం 2002 సీట్లకు గాను ఎన్డీఏ కూటమికి 228 సీట్లు రావడం దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధించడం జరిగిందన్నారు. ఈ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ కారణమన్నారు. ఈ గెలుపు అందరి ఐక్యత భావన నేనని హిందూ మతం కాదని ఒక జీవన విధానం అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ రంగ ప్రవేశంతో వెలిగిన పార్టీ బిజెపినే అన్నారు. ఇకపై అన్ని రాష్ట్రాలలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు




ఆంజనేయులు, చెంచు రెడ్డి, రాజా నాయుడు, శివ, పుష్పాల వెంకటేశ్వర్లు, హేమంత్, కృష్ణమూర్తి, ఉపేంద్ర, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం మున్సిపల్ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి ?

(మొదటిపేజీ తరువాయి)

పదవి కావడం దాదాపు కాయమైనట్లు తెలుస్తోంది. 16వ వార్డుకు రాజీనామా చేసిన డాక్టర్ సుధీర్ స్థానంలో ఆమెను నిలబెట్టి ఎన్నికల్లో గెలిపించుకొని చైర్మన్ పదవి కట్టబెట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా గతంలో అధినేత చంద్రబాబు త్రిలోక్ కు అధికారంలోకి వస్తే సముచితస్థానం కల్పిస్తానని అధినేత ఇప్పటికే మాట ఇచ్చి ఉన్నారు. దీంతో భాగ్యలక్ష్మి చైర్మన్ పదవికి బలమైన అభ్యర్థిగాని నిలబడింది.

### తమకే చైర్మన్ పదవి పదవి దక్కుతుందని టీడీపీ కౌన్సిలర్ల ప్రచారాలు







మున్సిపల్ చైర్మన్ పదవికి సుధీర్ రాజీనామా చేయడంతో టిడిపి కౌన్సిలర్లు చైర్మన్ పదవిపై ఆశలు రేకెత్తింది. సంఖ్యా బలం ఎటు ఉన్న అధినేత ఆశీస్సులు ఉంటే తప్పక చైర్మన్ అవుతామని ఆశతో ఉన్నారు. టిడిపిలో నుంచి సోమశేఖర్, దాము, సురేష్ కుమార్, జాకీర్‌లు తమకే చైర్మన్ పదవులు దక్కుతుం దని రేసులో ఉన్నట్లు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వీరితోపాటు కమతమూరు మాజీ సర్పంచ్, యువనేత ప్రతాప్ సైతం రేసులోకి వచ్చారని, ఎలాగైనా 16వ వార్డు నుంచి గెలిచి చైర్మన్ పదవి దక్కించు కోవాలని తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. స్థానిక నాయకులు సైతం ప్రతాప్‌ను చైర్మన్ చేస్తే పార్టీకి అనుకూలంగా ఉంటుందని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**సంఖ్యా బలం చూస్తే...** జరిగిన కుప్పం మున్సిపల్ ఎలక్షన్లలో వైసిపి విజయవంతంగా 25వార్డులకు గాను 19 వార్డులు విజయం సాధించి చైర్మన్ పదవిని దక్కించుకుంది. కాగా జూన్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో మున్సిపల్ పాలకవర్గం ప్రశ్నార్ధకంగా మారింది. డాక్టర్ సుధీర్ చైర్మన్ పదవికి 16వవార్డు కౌన్సిలర్ అభ్యర్థత్వానికి రాజీనామా చేయడంతో అలజడి నెలకొంది. దీనికి తోడు ఐదు మంది వైసీపీ



కౌన్సిలర్లు టిడిపిలో చేరడంతో దాదాపు టిడిపి చైర్మన్ పదవి దక్కించుకునే అవకాశాలే ఉన్నట్లు జనం భావిస్తున్నారు. ఐదుమందిలో 24వార్డు కౌన్సిలర్ సయ్యద్ అలీ వైసీపీకి తిరిగి వెళ్ళిపోవడంతో ప్రస్తుతం టిడిపికి పది మంది వైసీపీకి 14 మంది అయింది. పదవి దక్కించు కోవాలంటే మ్యాజిక్ ఫిగర్ 13 కౌన్సిలర్లు ఉంటే చాలు. సంఖ్యా బలంగా చూస్తే 14 మందితో వైసిపి పదవి దక్కించుకునే బలం ఉంది. కాగా ఓటింగ్‌లో క్రాస్‌ఓటింగ్ జరిగే అవకాశాలు ఉండటంతో అధికార పార్టీని చైర్మన్ పదవి దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంది. వీటికి తోడు ఎన్నికలు నిర్వహిస్తే ఎమ్మెల్సీ ఓటు,ఎమ్మెల్యే ఓటు, ఎంపీ ఓటు అంటూ మూడు ఓట్లు టిడిపికి అదనంగా వచ్చే అవకాశం ఉంది. వైసిపి కౌన్సిలర్లు సైతం చాలామంది క్రాస్ ఓటింగ్ కు పాల్పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. త్రిలోక్ భార్య భాగ్యలక్ష్మి చైర్మన్ పదవి రేసులోకి వస్తే మరో ఇద్దరు వైసిపి సభ్యులు సైతం స్వచ్ఛందంగా సహకరించే అవకాశాలు ఉన్నాయనీ సమాచారం.ఇలా ఎటు చూసినా టిడిపి కుప్పం మున్సిపాలిటీనీ కైవసం చేసుకుని అవకాశాలే ఉన్నాయి. అధినేత ఎవరు పేరు చెబితే వాళ్లే మున్సిపల్ చైర్మన్ అవ్వడం కాయం.

**స్థానిక నాయకులు ప్రతాప్ వైపు...** యువకుడు,పలుకుబడి కలిగిన వ్యక్తి కావడంతో స్థానిక నాయకత్వం ప్రతాప్‌ను మున్సిపల్ చైర్మన్‌గా ప్రకటిస్తే పార్టీకి బలంగా ఉన్నట్లు మరోవైపు యోచిస్తున్నట్లు సమాచారం.ప్రతాప్ రియల్ ఎస్టేట్ వ్యాపారి యువకుడు, సుపరిచితుడు కావడం అతనికి కలిసొస్తుంది. స్థానికంగా కూడా నియోజక వర్గస్థాయిలో నాయకుల అండదండలు ప్రతాప్‌కు పుష్కలంగా ఉంది. అధినేత నిర్ణయానికి కట్టుబడి భాగ్యలక్ష్మికి చైర్మన్ పదవి దక్కేనా..!! స్థానిక నాయకత్వం బలంతో ప్రతాప్‌కు దక్కేనా అంటూ జనంలో ఊహాగానాలు రేకెత్తిస్తున్నాయి. అలా కాకుండా వేరే ఎవరైనా దాము, సోమశేఖర్ ఇలాంటివారికి దక్కుతుందా అనే చర్చ ఊహాగానాలు రోజుకు ఒక మలుపును తీసుకుపోతుంది. ఏది ఏమైనా అధినేత నిర్ణయం శిరోధారం కావడంతో భాగ్యలక్ష్మికే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది.

# అలరించిన అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో నిర్వహించిన అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలు ప్రేక్షకులను అలరింపజేశాయి. రెండ రోజుల పాటు తల పెట్టిన ఈ అన్నమయ్య సంగీత, నృత్యోత్సవాలను తొలి రోజు శనివారం ఉదయం వేడుకగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అన్నమాచార్య వంశీకుడు హరినారాయణాచార్యులు, టీటీడీ విశ్రాంతి డిప్యూటీ ఈవో చిన్నంగారి రమణ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, ధర్మయ్యలు అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వల ప్రారంభించారు. వారు మాట్లాడుతూ తిరుమల శ్రీవారి పరమభక్తుడు



అన్నమయ్య సంకీర్తనల గానంతో పాటు అన్నమయ్య సంకీర్తనలకు అద్వితీయమైన విధంగా నృత్య ప్రదర్శనలు చేపట్టి అన్నమయ్య సంకీర్తనలకు ప్రజలకు మరింత చేరువ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం జై ధాన్, జై కిసాన్, జై కళాకార్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ కేనీ, రమణారావు మాట్లాడుతూ గత 12 ఏళ్లల భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్, జై జవాన్, జై కిసాన్, జై కళాకార్ సంస్థల ద్వారా ఎంతో మంది కళాకారులకు విదేశీ వేదికలలో ప్రదర్శనలకు అవకాశాలు కల్పిస్తూ తద్వారా మన భారతీయ కళలను. సంస్కృతిని, సంప్రదాయాలను చాటడం మహద్భాగ్యమన్నారు. అంతేకాక మరిన్ని విభిన్న కార్యక్రమాలుం నిర్వహణతో 9 ప్రపంచ రికార్డులు కైవశం చేసుకోవడం సంతోషకరమన్నారు. ఆధ్యాత్మిక తిరుపతి నగరంలో రెండు రోజుల పాటు శ్రీవారి భక్తుడైన అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, నృత్య ప్రదర్శనలు చేయడం ఆనందదాయకమని తెలిపారు. అనంతరం ఉదయం నుంచి సాయంత్రం వరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన సుమారు 250 మంది కళాకారులు తమదైన శైలిలలో గానాలాపన నృత్యాభినయాలతో సభికులను రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో గురువులు సత్యవాని, కె.సుహాసిని, సుధా కమల, అనురాధ, డాక్టర్ ఎం.మధుబాబు, బుల్లెట్ రమణ, శర్మ, సిద్దయ్య, ఇరముని శేఖర్ పాల్గొన్నారు.

# పేద కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఇంజక్షన్లు పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర ఏపీ స్టేట్ కిడ్నీ పేషెంట్ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే వెంకటరామయ్య ఆధ్వర్యంలో పేద కిడ్నీ బాధితులకు సాఫ్ట్వేర్ ఇంజనీర్ తుపుకల వైష్ణవి కిడ్నీ బాధితులకు 20వేలు ఇంజక్షన్లను ఉచితంగా అందజేశారు. ఈ మేరకు శనివారం ఖాదీ కాలనీలో టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి నివాసం వద్ద కిడ్నీ బాధితులకు ధాత వైష్ణవి అందించిన ఇంజక్షన్లను ఆయన కిడ్నీ బాధితులకు పంపిణీ చేశారు. భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సిమ్స్ హాస్పిటల్‌లో డయాలసిస్ పేషెంట్లు పెరగడం వల్ల మిషన్లు పెంచుతామన్నారు. అలాగే కిడ్నీ బాధితులకు ఉచితంగా మందులు ఇంజక్షన్లు అందించేందుకు టిటిడి చైర్మన్‌తో మాట్లాడి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కిడ్నీ బాధితులకు అండగా నిలిచిన ఇంజక్షన్లు దాకా వైష్ణవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. సిమ్స్ హాస్పిటల్‌కు వచ్చే కిడ్నీ బాధితులకు సమస్యలను డైరెక్టర్‌తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కిడ్నీ బాధితులకు అండగా నిలుస్తున్న వెంకటరామయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వి మెడికల్ కాలేజ్ రిటైర్డ్ సూపర్డెంట్ డాక్టర్ కృష్ణమూర్తి సుబ్బు యాదవ్, గంధం వెంకటముని, రజిని, ఉమాపతి, కిడ్నీ బాధితులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రితో రెడ్డివారి గురవారెడ్డి భేటీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని వారి కార్యాలయంలో తెలుగుదేశం రాష్ట్ర నేత రెడ్డివారి గురవారెడ్డి చంద్రబాబు నాయుడుతో శనివారం కలిసి ప్రస్తుతం జరుగుతున్న తెలుగుదేశం పార్టీ విషయలు, రాజకీయ పరిస్థితులను సమగ్ర నివేదిక రూపంలో అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## బీజేపీ విజయం పట్ల నేతల సంబరాలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం తిరుపతిలో బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ప్రజలు బిజెపిని ఆదరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రరెడ్డి, సాంస్కృతిక విభాగ జిల్లా కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు బాణాసంచి పేల్చి కేక్ కట్ చేసి పరస్పరం అందజేసి సంబరాలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఎన్డీఏ కూటమిని బలంగా విశ్వసిస్తున్నారు అనడానికి మహారాష్ట్ర ఫలితాలు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాటిబండ మురళి, జనార్దన్ రెడ్డి, టి. సుబ్రహ్మణ్యం రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, మస్తాన్, కళ్యాణి, జయంత్ కుమార్, సూర్య, ప్రకాష్, దేవరాజ్, లక్ష్మయ్య, వాసు పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** వ్యక్తిత్వ వికాస కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్‌సభ్యులు డాక్టర్ యుగంధర్ హాజరయ్యారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న ప్రతిఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇటు గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక శాస్త్రవేత్త ఎస్కే డాక్టర్ పలని రెడ్డి కళాశాల అధ్యాపకులు పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, పాలసముద్రం మండల ఉపాధ్యక్షులు కోదండ, జిల్లా సమైక్య కార్యదర్శి మెదవాడ రాఘవ, కార్వేటినగరం మండల బూత్‌కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, జనసేనపార్టీ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీటీడీ పథకాలకు రూ.2.02కోట్లు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** చెన్నైకు చెందిన వర్ధమాన్ జైన్ శనివారం టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 1.01కోట్లు, ప్రాణదాన ట్రస్ట్‌కు రూ. 1.01కోట్లు విరాళంగా ఇచ్చారు. ఆ మేరకు దాత డీడీలను శ్రీవారిఆలయంలో వ్యాసరాజ మఠాధిపతి విద్యాశ్రీశతీర్థ స్వామీజీ సమక్షంలో టీటీడీ అడిషనల్ ఈఓ సి. హెచ్. వెంకయ్య చౌదరికి అందజేశారు.

## ఫార్మసీ రంగంతోనే గుర్తింపు : రఘుమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఫార్మసీ విద్యార్థులు కష్టపడి చదివి, నూతన ఔషధాల తయారీపై పరిశోధనలు చేస్తే ఫార్మసీ రంగంలో మంచి గుర్తింపు, అభివృద్ధి, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ వి.రఘుమూర్తి అన్నారు. సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసిస్టుల 63వ వారోత్సవాల శనివారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో ప్రజలకు ఉపయోగపడే ఔషధాలను విద్యార్థులు వెలుగులకు తీసుకురావాలన్నారు. విశిష్ట అతిథి సీనియర్ కన్సల్టెంట్ గురుతిలక్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు నుండి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని బంగారు భవిష్యత్తుతో ముందుకు సాగాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.నిరంజన్‌బాబు మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు, కళాశాల సిబ్బంది వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేశారని తెలియజేశారు. ముఖ్యఅతిథి డాక్టర్ వి.రఘుమూర్తిని దృశ్యాలువ, పుష్పగుచ్చాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.



## ఘనంగా సత్యసాయి జయంతి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పుట్టపర్తి సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు శనివారం వైభవంగా పెనుమూరులో నిర్వహించారు. సత్యసాయి భక్తురాలైన గుంటూరు పాపమ్మ ప్రతి ఏటా సత్యసాయిజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. సత్యసాయి బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలతో జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. ఉదయం నుండే సత్యసాయి ప్రార్థనలు, కీర్తనల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగం గా మహిళా భక్తులకు వస్త్రధారణ కార్యక్రమాన్ని చేప ట్టారు. అదేవిధంగా గుంటూరు గోపీనాథ్ చౌదరి ఆధ్వర్యంలో 700 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి బాబా భక్తులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థిని ఉన్నత చదువులకు ఎమ్మెల్యే, గ్రీన్ ఫౌండేషన్ చేయూత

**కోట, మేజర్‌న్యూస్:** కోట గ్రామ పంచాయతీ పరిధిలోని శ్యామ సుందరపురం ప్రాంతానికి చెందిన నిరుపేద విద్యార్థిని కురుగొండ కరుణకు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, గ్రీన్ ఫౌండేషన్ సంస్థల దాతృత్వంతో రూ. 20వేలు చేయూతనందించారు. ఈ మేరకు రూ. 20వేల కోటలోని ఎస్కేబీ కాంపౌండ్స్‌లో శనివారం గ్రీన్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్‌జలీల్ అహ్మద్ విద్యార్థిని తల్లి కవితకు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చాటుతూ నీట్‌కు ప్రిపేర్ అవుతున్న కురుగొండ కరుణ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నేపథ్యంలో విద్యార్థిని కుటుంబసభ్యులు గ్రీన్‌ఫౌండేషన్ వారిని కలవడంతో, గ్రీన్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఎమ్మెల్యే సహకారంతో వారికి రూ. 20వేల చెక్ అందించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రీన్ ఫౌండేషన్ ఇతోధికంగా సహాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోట ఎంపీటీసీలు షేక్ షంషుద్దీన్, దారా సురేష్, షేక్ నౌషాద్, షేక్ బాబు పాల్గొన్నారు.



## వైభవంగా కాలభైరవ స్వామి మహాకాల రక్షక యాగం



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసియున్న కాలభైరవస్వామి క్షేత్రంలో వైభవంగా మహాకాల రక్షక యాగం జరిగినది ప్రతినెల అష్టమి సందర్భంగా జరుగు విశేష పూజలో భాగంగా నేడు సంవత్సరంనకు ఒక పర్యాయం కార్తిక మాసంలో జరుగు అత్యంత విశేషమైన కార్తిక కాలాష్టమి సందర్భంగా మహాకాల రక్షకయాగం విశేషంగా జరిగినది. తిరుపతి శ్రీకాళహస్తి మొదలగు పుణ్యక్షేత్రం నుండి విచ్చేసిన ప్రత్యేక ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా అలంకరించిన ఉత్సవమూర్తుల ముందు భాగంలో 22కలశములతో ప్రత్యేక పూజలు చేసి సిద్ధంగా ఉన్న మహాయాగగుండంలో మహా యాగ కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి మూలమూర్తికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పుష్పమాలల వడమాలలతో ఆలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. సుమారు 500మంది భక్తులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విభూది ప్రసాదములతో పాటు సహపంక్తి భోజన కార్యక్రమం ఎటువంటి లోటు లేకుండా ఆలయ నిర్వహకులు నిర్వహించారు. నగిరి పరిసర ప్రాంతములోని ఉబయదారులు కాక తిరుత్తని, పొద్దుటూరుపేట, ఆర్కేపేట, తిరుపతి పుత్తూరు, నారాయణనం, మొదలగు పట్టణముల నుండి ఉభయ దారులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్‌సీసీతో దేశసేవకు అవకాశం

**పాకాల, మేజర్‌న్యూస్:**

మండలంలో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 76వ ఎన్‌సీసీ దినోత్సవాన్ని ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ప్రధానాచార్యులు సమావేశం నిర్వహించి ప్రసంగించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ.మొహిద్దీన్ భాష మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా దేశానికి సేవ చేసే అవకాశం సులభంగా పొందవచ్చున్నారు. ఎన్.సి.సి ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యమత్యం నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఈశ్వర్ బాబు మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా (ఎన్.డి.ఏ) నేషనల్ డిఫెన్స్ అకాడమీ ద్వారా గల ఉపాధి అవకాశాలను వివరించారు. ఎన్.సి.సి చరిత్ర అందులోని విభాగాలు, విశేషాలను వివరించారు. వివిధ క్యాంపుల్లో పాల్గొన్న ఎన్.సి.సి క్యాడేట్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్ కుమార్, మోహన్ బెహరా, రమణమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### అంగరంగ వైభవంగా

## శ్రీరామ పట్టాభిషేకం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:**

మండలంలోని మంగళంపాడు గ్రామంలో వెలసిన రుక్మిణి,సత్యభామ సామెత వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం శ్రీరామ పట్టాభిషేకంను అంగరంగ వైభవంగా జరిపించారు. వేదపండితుల పర్యవేక్షణలో ఆలయం వద్ద నుండి స్వామి వారి గ్రామోత్సవంను ఘనంగా జరిపించి, అనంతరం శ్రీరాముని ప్రత్యేక వేదికపైన కొలువు తీర్చి సీతా, రామ, లక్ష్మణ, హనుమంతులకు హారతులిచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీరామునికి పుష్పాంజలి పూజలు చేశారు. భక్తుల చేతులు మీదుగా స్వామి వారి పాదాల చెంత పూలు సమర్పించారు. అనంతరం శ్రీరాముని పట్టాభిషేకం కన్నుల పండుగగా జరిపించారు. ఈ పట్టాభిషేకంను కనులారా వీక్షించిన భక్తులు పునీతులైయ్యారు. భక్తులు పారాయణం పఠనం చేసి, భక్తిగీతాలు ఆలపించి శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరిపించారు.

## విద్యార్థులకు న్యాయ పరిజ్ఞానం అవసరం

**కోట, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు న్యాయ పరిజ్ఞానం, చైతన్యం ఎంతో అవసరమని కోటలోని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భరత్ కమల్ అన్నారు. ఈ మేరకు విద్యార్థులలు వివిధ చట్టాలపై అవగాహన కల్పించడానికి విరివిరిగా న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్టు కోట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ తెలిపారు. తిరుపతి జిల్లా, కోట పట్టణంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో శనివారం న్యాయవిజ్ఞాన చైతన్య సదస్సును నిర్వహించారు. జడ్జి భరత్ కమల్ తెలిపారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతుంటే ఐసీడీఎస్, పోలీస్, న్యాయశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే తగు చర్యలు తీసుకుంటారన్నారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని నిర్బంధ ప్రాథమిక విద్యపై అవగాహన కలిగించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకాన్ని వివరించారు. బాల బాలికల హక్కులు, వారిపై జరుగుతున్న అఘాయిత్యాలు, రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. హెల్ప్‌లైన్ నంబర్లు డయల్ 100, 1098, 181 పట్ల అవగాహన కల్పించారు. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. కోర్టులో కేసులపై కొట్లాడలేని వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్య నారాయణరావు, అధ్యాపకులు, కోట కోర్టు న్యాయవాదులు మోహన్, పీవీ రమణయ్య, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో బెల్ట్ షాప్‌ల జోరు..

**మొదటిపేజీతరువాయి....**

ఏరులై పారుతున్నా అటువైపు కన్నెత్తి చూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవవహరిస్తున్నారని పల్లె ప్రజలంటున్నారు. తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి .కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాప్‌లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి.

**-ప్రతి కిరాణా కొట్టులో..**

గ్రామాల్లో పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ లు ఏర్పాటు చేసుకుని బీర్లు విక్రయిస్తున్నారు. వైన్‌షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. మద్యం తాగి చాలామంది ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిసున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతోంది.

**- సూళ్లూరుపేట లో ఎనీ టైం మందు..**

సూళ్లూరుపేట పట్టణంలోని చుట్టుపక్క పల్లెల్లో గ్రామాల్లో . బెల్ట్ షాపులన్నీ ఎనీ టైం మందు అనే పద్ధతిలో నడుస్తున్నాయి. మద్యం దుకాణాలు మూసిన తర్వాత నుంచి నుంచి ఉదయం మద్యం షాపులు తెరిచే వరకు మందుబాబులకు మద్యం దొరుకుతోంది. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో మద్యాన్ని అమ్ముతున్నారు. తలుపు తట్టి పలానా వాడిని వచ్చానంటే ఏ టైంలోనైనా మద్యం ఇస్తున్నారు. వ్యాపారాభివృద్ధి కోసం మద్యం వ్యాపారులు కొత్తదారులను వెతుకుతున్నారు. తెల్లవారుజామున గ్రామాల్లో తిరిగి బెల్టాపులకు మద్యాన్ని డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే కాకుండా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం వ్యాపారులు కొత్తగా అప్పులు ఇచ్చి మద్యం అమ్ముతున్నట్లు సమాచారం. అన్ని సంబంధిత అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యాపారుల నుంచి కమీషన్లు తీసుకుని మా జీవితాలతో చెలగాటమాడుతున్నారు.

**-ఎమ్మార్పీకి మించి ధరలు..**

వైన్ షాపు నిర్వాహకులు ఎమ్మార్పీకి మించి క్వార్టర్ పై, బీర్ బాటిల్ పై రూ.20, ఫుల్ బాటిల్ పై రూ.80 పెంచి బెల్టు షాపులకు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ రూల్స్ ధిక్కరించి వైన్ షాపులో నిర్వాహకులు ఎమ్మార్పీకి మించి బెల్టు షాపులకు మద్యం అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

**-బెల్టు షాపుల వారు అదనంగా..**

దీంతో పాటు బెల్టు షాపుల వారు అదనంగా మరో రూ.20 పెంచి కస్టమర్లకు విక్రయిస్తున్నారు. విచ్చలవిడిగా పెరుగుతున్న బెల్ట్ షాపు నిర్వాహకులు ఎవరికి నచ్చిన విధంగా వారు ధర నిర్ణయించుకొని క్వార్టర్ పై 30/-రూ. లు, హాఫ్ పై 60/- రూ. లు ఫుల్ పై కనీసం 120/- రూ. లు బీర్ పై 30/-రూ.లు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాప్ లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ మద్యం బెల్ట్ షాపుల్లో ఉండటం గమనార్హం. ప్రతి ఒక్క గ్రామంలో గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు వెలవటంలో ఆంతర్యమేంటో అర్థం కాని పరిస్థితి.పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధిక ధరలే కాకుండా ఖాతా బుక్ పెట్టి వడ్డీ వసూలు కూడా చేస్తున్నారు అని వారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు దీనివలన అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడం తో కాపురాలు వీధి పాలవుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నత ఆఫీసర్లు గ్రామాల్లో బెల్ట్ షాపుల మూసివేత దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**-అధికారుల కనుసన్నల్లోనే..**

సూళ్లూరుపేట మండలం లో ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే మద్యం దందా జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సూళ్లూరుపేట పట్టణంవ్యాప్తంగా. కొన్ని వైన్ షాపుల వెనక బాగాన ' కొన్ని షాపుల ప్రక్కన బంకల్లో మద్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా బెల్టు వ్యాపారం కొనసాగిస్తున్నారు. వైన్ షాపులకు కూత వేటు దూరంలో సంబందిత శాఖ ఉన్నా పట్టించు కోవడం లేదన్న మిమర్శలు వినిపిస్తున్నాయి . పల్లెల్లో, గ్రామాల్లో, ఎన్నో బెల్ట్ షాపులు వెలిసినా ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నెలనెలా మామూళ్లు ' లేక రాజకీయ ఒత్తిడిలా లేక మామూలు తీసుకుంటున్నారని, అన్నీ తెలిసి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది. మరోవైపు మద్యం యజమానులు, బెల్ట్ షాపు నిర్వాహుకులు, అధికారుల మధ్య ఒప్పందాలతోనే ఈ దందా కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యం దందాను అడ్డుకోవాలని కోరుతున్నారు

**-నిద్రావస్థలో అధికారులు...**

విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది. ఇకనైనా అధికారులు స్పందించి బెల్టు పై ఒక పాదం మోపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# 26న చిత్తూరు ఎస్ వి సెట్‌లో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈ నెల 26వ తేదీన చిత్తూరు ఎస్ వి సెట్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం జిల్లా సచివాలయం లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా నెహ్రూ యువ కేంద్రాల ద్వారా యువ ఉత్సవాలను నిర్వహించనున్నదని,ఇందు లో భాగంగా ఈనెల 26వ తేదీన చిత్తూరు ఎస్ వి సెట్ ఇంజనీరింగ్ కళాశాల లో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన, కవిత్వం, ఫోటోగ్రఫీ, సైన్స్ మేళా, వక్తృత్వ పోటీలు మరియు నాట్య పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు.15 నుండి 29 సంవత్సరాల లోపు ఔత్సాహికులు తమకు నచ్చిన పోటీలలో పాల్గొన వచ్చునని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు. ఇతర వివరాల కోసం 9908127829 నంబరు ద్వారా సంప్రదించవచ్చునని నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు.

# కోలుకున్న బత్తిన బుజ్జిరెడ్డి: బత్తిన సురేష్ రెడ్డి



**నాయుడుపేట రూరల్, మేజర్‌న్యూస్:** అన్నమేడు గ్రామ టిడిపి ప్రెసిడెంట్, నాయుడుపేట మండలం టిడిపి సీనియర్ నాయకులు బత్తిన బుజ్జి రెడ్డి ఆరోగ్యం కుదుటపడింది. కొద్ది రోజుల క్రితం,, వెన్నుపూస ఆపరేషన్ జరిగినది అందరికీ విదితమే. కొద్ది రోజులలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్న నారా చంద్రబాబు నాయుడు మరియు సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ కి, నెలవల సుబ్రహ్మణ్యంకి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

# ఇంటిపైన విద్యుత్ తీగలు.. పట్టించుకోని విద్యుత్ అధికార్లు!

## - ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** జిల్లా ఉన్నత అధికార్లు పర్యవేక్షణ కరువైనందున పూతలపట్టు మండలం పరిధిలోని మన్నారపల్లి వైఎస్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఇంటిపై విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉన్నందున ఎప్పుడూ ప్రమాదం జరుగుతుందని ప్రతినిత్యం భయాందోళనకు గురువుతున్నామని భాదితులు వెంకటేష్ రోజా లు ఆవేదన వ్యక్తంచేశారు. గత ఏడాది ప్రభుత్వం రెవెన్యూ శాఖా ద్వారా 1,1/2 సెంట్లు కాళీ ఇంటి స్థలం మంజూరు చేసి శాశ్వత గృహనిర్మాణం పథకం ద్వారా పక్కాగృహం నిర్మించారు.మాకు కేటాయించిన ఇంటి పైన విద్యుత్ తీగలు చేతికి అందే



ఎత్తులో ఉన్నాయి.మాకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.వారు ప్రతి రోజూ మాఇంటిపైకి వెళ్ళి అటాడు కుంటారు. ఈ సందర్భంలో ఎప్పుడూ విద్యుత్ ప్రమాదం జరుగుతుందని భయాందోళన చెందుతున్నామన్నారు. ఇదివరకే అనేకసార్లు సంభందించిన విద్యుత్ శాఖ అధికార్లుకు తమ సమస్యను అధికార్లు దృష్టికి తీసికెళ్ళిచెప్పులు తిరిగేలా తిరిగిన వారు ఏమాత్రం పట్టించుకోలేదని మేజర్ న్యూస్ కు వారు ఆవేదన వెళ్లబుచ్చారు. ఇంటి పైకి వెళ్లాలంటే బయందోలానకు గురు అవుతున్నారు. కాబట్టి జిల్లా అధికారులు కాబట్టి జిల్లా అధికారులు పర్యవేక్షించి విద్యుత్ స్తంభాలను మార్చి విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# ఇద్దరు "ఎర్ర" చందనం దొంగల అరెస్ట్

## -30 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం

తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్: కడప జిల్లా ముద్దనూరు వద్ద 30ఎర్రచందనం దుంగలు,కారును స్వాధీనం చేసుకుని,ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేసినట్లు డీఎస్పీ జి.బాలిరెడ్డి తెలిపారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు రూపొందించిన కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో, డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ నుంచి ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కే.అల్లిబాషా బృందం, ఎఫ్బీఓ పీ.సుప్రజతో కలసి జమ్మలమడుగు వైపు తనఖీ చేసుకుని వెళుతుండగా, శనివారం ఉదయం ముద్దనూరు మండలం, శెట్టివారి పల్లి ఫారెస్టు బీటు పరిధిలోని ఖాళీ ఇళ్ల వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను కారులో ఎక్కిస్తూ కనిపించినట్లు తెలిపారు. అనుమాన వచ్చిన టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయడంతో కొందరు పారిపోగా, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిని కడప జిల్లాకు చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో 30 ఎర్రచందనం దుంగలను, కారుతో సహా స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించగా,ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్ : వీడిన మిస్టరీ



**వాకాడు, మేజర్ న్యూస్:** ఓ హత్య కేసులో మిస్టరీ వీడింది. అందులో నలుగురు నిందితులను శనివారం వాకాడు పోలీసులు అరెస్ట్ చేశారు. వాకాడు పోలీసులు కథను మేరకు వాకాడు మండల పరిధిలోని దుగ్గరాజుపట్నం వద్ద ఈనెల 17 తేదీన అనుమానస్పద మృతి కేసులో గూడూరు గ్రామానికి చెందిన కనుపూరు శ్రీహరి ( జెమిని ) భార్య తో అక్రమ సంబంధం పెట్టుకున్న కొండ అనిత్ కుమార్ రెడ్డిని మందు పార్టీ పేరుతో కనుపూరు శ్రీహరి తన స్నేహితులతో కలిసి అనిత్ రెడ్డి మర్డర్ చేసి దుబారాజపట్నం రోడ్ సైడ్ పొలంలో పడేశారని పోలీసులు తెలిపారు. గ్రామస్తులు సమాచారం కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేశామని సీఐ హుస్సేన్ భాష తెలిపారు. ఈ కేసులో వాకాడు ఎస్ఐ నాగబాబు, కోట ఎస్సై పవన్ కుమార్,చిట్టమూరు ఎస్సై చిన్న బలరామయ్య పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం

# ఏపీ సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

**- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**- రూ.4.70 కోట్ల ఎంపీ నిధులతో పల్లె ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం**
**- ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే.. కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.పార్లమెంట్ సమావేశాలకు హాజరైయ్యేందుకు ఢిల్లీ వెళ్ళిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, పల్లె ప్రాంతాల ప్రగతి కోసం, చిత్తశుద్ధితో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం కృషిని కొనియాడారు.పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేయడంతో పాటు, గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం తీసుకురావడం పై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎన్నో గ్రామాలను తాను సందర్శించానని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. గ్రామీణ ప్రాంతాలలో రహదారుల దుస్థితిని గుర్తించినట్లు చెప్పారు. అతుకుల గతుకుల మయమైన రోడ్లను బాగు చేసేందుకు సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. ఇందుకోసం 4.70 కోట్ల ఎంపీ నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణం పూర్తికాగా.., మరికొన్ని నిర్మాణ దశలోనూ, ప్రారంభ దశలోనూ ఉన్నాయన్నని పేర్కొన్నారు. ఈ సీసీ రోడ్లు నిర్మాణం పూర్తయితే పల్లె ప్రాంతాల రూపురేఖలు మారతాయని, తద్వారా గ్రామీణ ప్రాంతాలు పురోభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం నిధులతో, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో చిత్తూరు పార్లమెంటును అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము కానేవ్వకుండా, తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

# రైతు సేవ కంటే సృష్టిలో మరేది గొప్పది కాదు

**- వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ భాస్కరయ్య**




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:**జీవనానికి మూలాధారమైన ఆహారం పండించే రైతు సేవ కంటే సృష్టిలో మరేది గొప్పది కాదని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం జిల్లా ట్రైనింగ్ కోఆర్డినేటర్ భాస్కరయ్య అన్నారు. రబీ సాగుకు రైతులను సమాయత్తం చేయుటకు కలెక్టరేట్లో సమావేశ మందిరంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన సేవలను రైతులకు బాధ్యతతో, గౌరవంగా అందించాలని ఆయన సిబ్బందిని కోరారు. ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్న రసాయనాల వాడకాన్ని వీలైనంతవరకు నియంత్రించాలని ఆయన కోరారు. భూములకు కలుపు మందులు, గుళికల పురుగు మందుల వాడకంతో భూములు నిర్జీవమైపోయి, నిస్సారమవుతున్నాయని వివరించారు. దీనివలన భవిష్యత్తులో ఆహార ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. దీనికోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సాహిస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సిబ్బందిని కోరారు. మేలైన యాజమాన్య పద్ధతులతో, పొలంబడి కార్యక్రమం ద్వారా రసాయన రహిత ఆహార ధాన్యాలు పండించాలని ప్రభుత్వం చేస్తున్న కృషికి సిబ్బంది సహకరించాలని కోరారు. అన్ని ప్రభుత్వ పథకాలకు ఈ పంట నమోదు చాలా అవసరమని, దీనిని బాధ్యతతో, ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని చెప్పారు. ఈ పంట నమోదు, పంటల బీమా, పీఎం కిసాన్, చీడల గుర్తింపు, నివారణ యాప్ లపైన జిల్లా వ్యవసాయ కార్యాలయం టెక్నికల్ అధికారులు హరిత, గాయత్రి, శశికళ, వాణి, సరళ వివరించారు. శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర నిపుణులు డాక్టర్ పాండురంగ వరిలో చేపట్టవలసిన చీడల నివారణ గురించి వివరించారు. శ్రీకాళహస్తికి చెందిన రాజేంద్రనాథ్ రెడ్డి సహజ వనరుల సద్వినియోగం, జీవ వైవిధ్య సంరక్షణ, సేంద్రీయ సాగుపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో విస్తరణ సిబ్బందితోపాటు జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ లక్ష్మీదేవి, ఏఓలు శశిధర్ రెడ్డి, వేణుగోపాలరావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# టాస్క్ ఫోర్సు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టీఎఫ్) డీఎస్పీగా వి.శ్రీనివాసులు రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడును కలుసుకున్నారు. తరువాత టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. శ్రీనివాస రెడ్డి ఇది వరకు సూళ్లూరుపేట డీఎస్పీగా పని చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



# అసంపూర్తి మురుగు కాలువలు త్వరగా పూర్తి చేయండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**




తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్: నగరంలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువలను వెంటనే పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని లీలా మహల్ కూడలి, కరకంబాడి మార్గం, కొర్లగుంట కూడలి, బ్లిస్ కూడలి, తదితర ప్రాంతాల్లో అసంపూర్తిగా, వాహన చోదకులకు ఇబ్బందికరంగా ఉన్న మురుగునీటి కాలువలను నగరపాలక సంస్థ, స్మార్ట్ సిటీ అధికారులతో కలసి శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరిగిన అభివృద్ధి పనులు, వారధి నిర్మాణ పనులు, జరిగిన సమయంలో కొన్ని మురుగునీటి కాలువ పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఈ కాలువల వలన వర్షపు నీరు వెళ్ళడం లేదని, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటన్నింటినీ త్వరగా పూర్తి చేయాలన్నారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, తదితరాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. నగరంలోని రోడ్లలో ఎక్కడా గుంతలు లేకుండా గడువు లోపు పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈఈ చంద్రశేఖర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డిఈలు రాజు, రమణ, లలిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపిలు బాలాజీ, రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్‌వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

# విద్యాపీఠంలో డ్రగ్స్ అరికట్టండి : భాను ప్రకాష్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎందరో విద్యార్థులకు విద్యను బోధించి సమాజంలో మంచి పౌరులుగా తీసుకురావాలని ప్రయత్నిస్తున్న సంస్కృతి విద్యాపీఠంలో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలని టిటిడి పాలక మండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు. విశ్వవిద్యాలయంలో గంజాయి కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, టిటిడి పాలకమండల సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి సంస్కృతి విశ్వవిద్యాలయం ఉపకులపతి కృష్ణమూర్తిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్కృత విద్యాపీఠంలో గంజాయి ఆనవాళ్లు కనిపించడం దారుణమని, ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూసుకోవాలని విసిని కోరారు. దీనివల్ల ప్రభుత్వానికి విద్యాపీఠానికి సమాజానికి అపకీర్తి వస్తుందని తెలియజేశారు. వెంటనే డ్రగ్స్ కలకలం సంఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విసి విశ్వవిద్యాలయంలో ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఫిర్యాదుపై స్పందించి విచారణ చేసిన ఆర్డీఓ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**మండలం లోని పెద్దకొండామర్రి రెవిన్యూ సర్వే నెంబర్ 1286 విస్తీర్ణం 3.25 సెంట్లను ఆక్రమించారని చౌడేపల్లి కి చెందిన లెట్ చెంగప్ప కుమార్తె కళ్ళకింద సుబ్బలక్ష్మమ్మ చిత్తూరు ప్రజాపరిష్కార వేదికలో పిర్యాదు చేసినది.ఈ పిర్యాదు పై స్పందించిన పలమనేరు రెవిన్యూ డివిజినల్ అధికారిణి భవాణి శనివారం సదరు వివాద స్థలాన్ని సందర్శించి,విచారణ చేశారు.ఐతే గతం లో పిర్యాదుదారు తండ్రి చెంగప్ప కు పెద్దకొండామర్రి రెవిన్యూ పైకి సర్వే నెంబర్ 1173 నందు విస్తీర్ణం 4 ఎకరాలు భూమిని డి.ఫాం పట్టాగా ఇచ్చియున్నారు.వారు దానిని గత పదిహేను సంవత్సరాల క్రితమే అన్యాక్రాంతం చేశారు.వారు ఎక్కడ గాని సాగులో లేరని తెలియజేశారు.ఐతే సర్వే నెంబర్ 1286/1 నందు గల 3.25 సెంట్లు భూమి కూడా మాదేనని పిర్యాదుదారు పిర్యాదులో పేర్కొనగా సదరు భూమిని 2005 లోనే మునిరత్నం పేరున డి.ఫాం పట్టా ఇచ్చినట్లు తాహశీల్దార్ దృవీకరించడం జరిగింది.కావున పిర్యాదుదారుకు ఎటువంటి అనుభవం లేదుకాబట్టి సదరు పిర్యాదును పరిష్కారం చేశారు.ఈ కార్యక్రమం లో తాహశీల్దార్ హనుమంతు, మండల సర్వేయర్ గుణశేఖర్,గ్రామరెవిన్యూ అధికారి మల్లికార్జున రెడ్డి ,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# రేపు ఎన్టీఆర్ వజ్రోత్సవ సినీ గేయ గోష్టి



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్వర్గీయ నందమూరి తారక రామారావు మొదటి చిత్రం “మన దేశం”1949 నవంబర్ 24 వ తేదీన విడుదలైన సందర్భంగా మహా బోధి సాహిత్య వేదిక (అనంతపురం) ఆధ్వర్యంలో రేపటి రోజు (సోమవారం 25వ తేదీ) స్థానిక ఎస్వీ యూనివర్సిటీ సినేట్ హాల్ నందు ఎన్ టి ఆర్ వజ్రోత్సవ సినీగేయ గోష్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు ఆచార్య బాలసుబ్రమణ్యం తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో కార్యక్రమం తాలూకు ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి,తెలుగు భాష గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. కాబట్టే ఆ మహానుభావుడి జయంతి, వర్ధంతిల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఎన్టీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎస్వి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య చిప్పాడ అప్పారావు, విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమల్ల ప్రసాదరావు, గౌరవ అతిథులుగా పూతలపట్టు, చిత్తూరు, గంగాధర నెల్లూరు, శ్రీకాళహస్తి, చంద్రగిరి, పలమనేరు, పీలేరు, తిరుపతి ఎమ్మెల్యేలు డాక్టర్ కే.మురళీమోహన్, గురజాల జగన్మోహన్, వివిఎస్.తామస్, బొజ్జల సుధీర్ రెడ్డి, పులివర్తి నాని,ఎన్. అమర్నాథ్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఆరణి శ్రీనివాసులు పాల్గొంటారని ఆయన వివరించారు.కావున ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు, కవులు, కళాకారులు, రచయితలు, తెలుగు భాషాభిమానులు అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## భక్తులను అలరించిన బృందగానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డెప్ప నేతృత్వంలో భక్తి గీతాలు ఆలకించి భక్తులను అలరించారు. శుక్రవారం విజయ వాడలోని శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని కళావేదిక ఆలయ ప్రధాన కార్యనిర్వాహణా ధికారి రామారావు, డిప్యూటీ కమిషనర్ రత్నంరాజు సహకారంతో తిరుపతికి చెందిన 12 మంది గాయనీ, గాయకులచే సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల వరకు భక్తి, భజన కీర్తనలను, పాటలను బృందగానంగా ఆలపించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్లు ప్రధాన కార్యదర్శి రెడ్డెప్పను, వారి బృంద సభ్యులను అభినందించి ఘనంగా సత్కరించారు.

## సదరం క్యాంపు ఏర్పాటు చేయాలి



**కుప్పం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ప్రత్యేక ప్రతిభావంతులు దాదాపు 1,550 మంది సదరం స్లాట్ నమోదు చేసుకున్నారని, కుప్పంలో సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని కడ పీడీ వికాస్ మర్మతు వినతి పత్రం అందజేశారు. డిసెంబర్ రెండో వారంలో సదరం క్యాంపు ఏర్పాటు చేస్తామని పీడీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, కౌన్సిలర్ సోము శేఖర్, వేణుగోపాల్, గిరి, లోకనాదం,శ్రీనివాసులు తదితరులు వినతి పత్రం అందజేశారు.

## జనసేనా శంఖారావం యాత్రను విజయవంతం చేయండి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేన శంఖారావం యాత్రను విజయవంతం చేయాలని పుంగనూరు నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు ఇటీవలే పవన్‌కళ్యాణ్ సమక్షంలో జనసేనా పార్టీలో చేరినవేణు గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరులో25-11-2024 సోమవార జనసేనా శంఖారావం యాత్ర బాలాజీ థియేటర్ దగ్గర ఉదయం 10 గంటలకు ప్రారంభమై 1గంటల వరకు ఎన్టీఆర్ సర్కెల్ వరకు జరుగుతుందని ఆయన తెలిపారుఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ తిరుపతి ఇన్చార్జి కిరణ్ రాయల్, సివిల్ సప్లైస్ డైరెక్టర్ శివ దత్ , ఏపీఐసీ సిడైరెక్టర్ మైఫోర్స్ మహేష్ హాజరవుతారు పుంగనూరు నియోజక వర్గ జనసేనా నాయకులు, మండలనాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు, పాల్గొని జనసేన శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నామన్నారు. ఈ కార్య క్రమంలో జనసేనా నాయకులు చిన్నారాయల్, పగడాల రమణ, శివకుమార్‌రెడ్డి, విరూపాక్ష, నరేందర్రెడ్డి, నరేష్, చైతన్య, చిన్నా, జయపాల్ రెడ్డి, భాస్కర రెడ్డి, వెంకటరమణ రెడ్డి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య రక్షణపై సదస్సు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్‌థెరిసా ఎంసీఏ కళాశాలలో శనివారం మహిళా సాధికారికత ఆరోగ్య రక్షణ అనే అంశం పైన ఒక రోజు జాతీయ సదస్సును నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. కుప్పంలోని ఫెమి9 కంపెనీ సీఈవో అనంత్ ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళా సాధికారకతపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాక ఆరోగ్య సంరక్షణకు మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు సలహాలను సూచనలను తెలిపారు. ఎంసీఏ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాల విద్యార్థునులు మొత్తం150 మందిఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులతో పాటుగాకళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎమ్మార్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ నాయుడు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని కుందుకూరు, అలిమిలి గ్రామాలలో ఆహ్లాద కరమైన వాతావరణంలో కనుమరాయకొండ పై వెలసియున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ (అన్నదానం)లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. దేవస్టానం కమిటి ఆధ్వర్యంలోశ్రీ లక్ష్మీ నారసింహ స్వామి దేవస్థానం వెలసిన కనుమరాయకొండ మార్గం ఇరువైపు లా మొక్కలను నాటారు. ప్రతి శని వారం ఆలయంలో స్వామివారికి విశేష పూజలు భక్తులకు మధ్యాహ్నం, రాత్రి అన్నదాన జరుగుతుందని భక్తు లు కోరిన కోర్కెలు తీర్చే కనుమరాయ కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించి తరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు.



## ఆరోగ్యకర జీవనం సమాజానికి మార్గదర్శకం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కాలుష్య నివారణతో పాటు ప్రకృతి పరిరక్షిస్తూ ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను అలవర్చుకుని ఆరోగ్యకరమైన జీవితం సాగించినప్పుడే సమాజానికి శ్రేయస్కారంగా ఉంటుందని శ్రీపద్మావతి మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో ఘనంగా ఎన్ సిసి దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులచే పరిసరాలను శుభ్రపరిచారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక చెట్టును నాటి పర్యావరణానికి రేపటి తరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. చెట్లు నాటడం వల్ల కాలుష్యం నివారించవచ్చని తద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చున్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రపరిచి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి సీటిఓ సుహాసిని, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భద్రమణి, వార్డెన్ హేమలత, డిప్యూటీ వార్డెన్లు నాగ పద్మ, సాయికుమారి, డాక్టర్ లక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ సుజాతమ్మ, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ కె పి పద్మజ, విజయ, డాక్టర్ భారతి, జ్ఞాన ప్రసూన, డాక్టర్ వరప్రసూన, డాక్టర్ శ్రీలక్ష్మి విద్యార్థినిలు పాల్గొన్నారు.



## బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తాం...



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి బాలాయపల్లి, డక్కిలి మండలాల లోని క్లస్టర్ లపై శనివారం నాడు ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు చేశారు. విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అమరావతి విజయవాడ వారి ఆదేశాలు మేరకు గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సీఐ, వెంకటగిరి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ లు తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించామని తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ సి ఐ ఊహ మాట్లాడుతూ, పాత గంజాయి ముద్దాయిల ఇళ్లతో పాటు, అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించగా గంజాయి గానీ మత్తు పదార్థాలు గానీ దొరకలేదని ఆమె అన్నారు. అనంతరం అరవ-పాలెం, నాగులగుంటపాలెం, బ్యాండ్ పాలెం లలో దాడులు నిర్వహించామని అక్కడ కూడా ఎలాంటి నాటుసారా తయారీ బట్టీలను కనుగొనలేదని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ సి ఐ ఊహ అన్నారు. వెంకటగిరి,బాలాయపల్లి, డక్కిలి మండలాల్లో బ్రాందీ షాపులను తనిఖీ చేసి, షాపు యజమానులకు తగు సూచనలు ఇచ్చామని ఆమె అన్నారు. బెల్టు షాపులు గానీ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అనంతరం ఊహశ్రీ విశ్వోదయ కళాశాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించామని ఊహశ్రీ తెలిపారు.



## జాబ్ మేళా ద్వారా 22 మందికి ఉద్యోగ అవకాశం

**- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం.గుణశేఖర్ రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడప్ డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా నవంబర్ నెల 23వ తేదిన శనివారం స్థానిక చిత్తూరు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం.గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా చిత్తూరు ఎన్ఏసి ఇంచార్చ్ విజయ్ కుమార్, చిత్తూరు అదనపు జిల్లా నైపుణ్యాభివృది అధికారి ఏకాంబరం రెడ్డి, ఎంప్లాయిమెంట్ స్టాఫ్ లోకేశ్వరి, ఏపీ ఎస్ఎస్‌డిసి జిల్లా ప్లేసేమెంట్ అధికారి చైతన్య, ఏపీ ఎస్ఎస్‌డిసి హెచ్ఆర్ అండ్ ఏంఐఎస్ వేణు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ నాగరత్నమ్మ, ఎన్ఏసి సిబ్బంది పాల్గొనారు. ఈ జాబ్ మేళాలో నాలుగు బహుళ జాతీయ కంపెనీలు కీర్తి మెడివల్స్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ ఎస్ ఇన్స్టుమెంట్స్, జీప్టో, పెటమ్ వారు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 41 మంది హాజరైయారు వారిలో 22 ఉద్యోగ అవకాశాలు పొందారు.

## జాతీయ కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా కోటీశ్వరులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** జాతీయ కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా పలమనేరు పట్టణం రంగాపురానికి చెందిన కే.కోటీశ్వరులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకులు కర్ణమురళి కృష్ణ నాయుడు తెలియజేశారు.ఈ పదవికోటీశ్వరులకు ఇవ్వడంతోబాస్ సంఘం అధ్యక్షులు రూపేష్, దైవప్రసాద్, కిరణ్, డిసిసి అధ్యక్షులు సుధాకర్, పి జేసీ బాబు,గాజుల చంద్ర, చెంచు రెడ్డి, ఏకే మూర్తి,పిఆర్వో శ్యామ్, జిల్లేడు అరుణ్ కుమార్, రఘునాథ్, ముని రాజా, గణేష్, శివకుమార్, సుదర్శన్ బాలాజీ, పుష్పాల వెంకటేశ్వర్లు, సుబ్బ నాగయ్య, పూల చైతన్య మోహన్, హేమంత్, డాక్టర్ జనార్దన్, గంటవూర్ చంద్ర,శ్రీధర్, సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి, హరీష్, ఆర్టీసీ సుబ్రహ్మణ్యం, తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేవిరెడ్డి చెరువును సందర్శించిన వెలుగు ఏపీఎం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువపల్లి గ్రామపంచాయతీ యానాది కాలనీ,దేవిరెడ్డి చెరువు యస్టి కాలనీ ని సందర్శించిన వెలుగు ఏ.పి.యం సుబ్రమణ్యం,ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గల మహిళలకు మహిళా స్వయం సహాయక సంఘాల పై అవగాహన కల్పించడం జరిగింది.అంతే కాకుండా ఈ అవగాహన అనంతరం రెండు స్వయం సహాయక సంఘాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ప్రభుత్వం నుండి వీళ్ళకు రావలసి అన్ని పథకాలు ఇప్పిస్తామని ఆయన తెల్పారు.ఈ కార్యక్రమం లో సి.సి సుగుణ,సంఘమిత్ర హాజరైనారు.ఈ సందర్భంగా గిరిజన కుటుంబాలు ఇప్పటి వరకు మాకు స్వయం సహాయక సంఘాలను గురించి ఎవరూ తెలియజేయలేదని,అక్కడకు వచ్చి అవగాహన కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 26 జిల్లా కేంద్రాలు ముట్టడి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మోదీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్రాలు ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శనివారం వ్యవసాయ కార్మక సంఘం, రైతు సంఘాలు ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దడాల సుబ్బారావు మాట్లాడుతూ మోడీ పాలనలో వ్యవసాయ, కార్మిక రంగం కుదేలైందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతన జీవులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని దినాలు 200కు పెంచాలన్నారు. దినసరి కూలీ రూ.600 ఇవ్వాలని సూచించారు. మోదీ పాలనలో మహిళలు, దళితులు, ముస్లిం మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని వాపోయారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ తరహా దాడులు హెచ్చుమీరుతున్నా కూటమి సర్కారు నిద్ర నటిస్తోందని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా ధర్నాలో వ్యవసాయ, కార్మిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి జనార్ధన్, కార్యదర్శి హేమలత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, గంధం మణి, గురవమ్మ, బాలకృష్ణ, ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పాలెం పల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు నియోజకవర్గంలో అందరికీ ఆప్త మిత్రుడు ప్రజల మనిషి కృష్ణా నాయక్‌ను రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ కో–ఆపరేటివ్ డైరెక్టర్గా ఎంపిక చేసింది. మండలంలోని టిడిపి నాయకులు ఆయన నివాసంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మోపురి మోహన్, చదల వెంకటరమణారెడ్డి, ఈడిగపల్లి నరసింహులు, గాజుల రమణ, ఆనంద, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో కాలభైరవ నవరాత్రి వేడుకలు

**– స్వామివారికి ఘనంగా శ్రీ మృత్యుంజయ కాలభైరవ హెూమం**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసిన శ్రీ శక్తి పీఠంలో శనివారం కాలభైరవ నవరాత్రులు తొమ్మిదవ రోజు, శ్రీ కాలభైరవ స్వామి వారికి కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామి ఆధ్వర్యంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో స్వామి వారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం 11,116 గారెలతో శ్రీ మృత్యుంజయ కాల భైరవ హెూమం నిర్వహించారు. పరమపూజ్య శ్రీ స్వామివారి, పూజ్యశ్రీ మాతాజీ వారి దర్శనాలు మంత్రోపదేశాలు, పూజ్య శ్రీ మాతాజీ కరకములములచే భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు. శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ముత్యములతో అలంకరణ గావించి, దుర్బారు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్మాణ కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడా రెడ్డి పల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం విశేష పూజలు చేశారు. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేక పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం చేసిన అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడే వెలసి ఉన్న ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## చవటపల్లిలో రైల్వే మాజీ గేట్‌మెన్ గురవయ్య మృతి



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలో పి. కొత్తకోట గ్రామ పంచాయతీ పరిధిలోని చవటపల్లి హరిజనవాడ నందు స్థిరనివాసం ఉన్న నాంపల్లి గురవయ్య (60) రైల్వే మాజీ గేట్ మెన్ శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య సావిత్రమ్మ ఒక కుమారుడు ఎన్.వెంకటేష్, ముగ్గురు కుమార్తులు శ్యామల,కృష్ణవేణి ద్రాక్షవేణి లు ఉన్నారు. గురవయ్య కుటుంబ సభ్యులను పి.కొత్తకోట గ్రామ పంచాయతీ సర్పంచ్ అమర్ నాథ్ రెడ్డి, పూతలపట్టు మండల వై సి పి కన్వీనర్ నవీన్ రెడ్డిలు పరమాసించి హెూదా ర్చారు.

## దొంగతనాలకు ఇక చెక్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ఎస్సై రాజ కుమార్ కార్వేటినగరం మండల పరిధిలో ఉన్న ఆలయాలు, మసీదులు, చర్చిలు మొదలగు ప్రదేశాలలో దొంగతనాలను అరికట్టడానికి స్మార్ట్ లాకులను ఏర్పాటు చేయతలచి మొదటి విడతగా 100 స్మార్ట్లాకులను ఇవ్వడం జరిగినది ఈ స్మార్ట్ లాక్ ల వలన ఎవరైనా దొంగతనాలు చేయ తలచి స్మార్ట్ లాక్ లను పగల కొట్టడానికి ప్రయత్నిస్తే అవి అలారం మోగి సిబ్బందిని అలర్ట్ చేయడమే కాకుండా ఇదివరకే అమర్చిన సీసీ కెమెరాల ద్వారా పట్టుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఇంకా ఎవరైనా తమ ఇళ్లకు కూడా స్మార్ట్ లాకులను పోలీసు వారు వారికి సహకరిస్తారు అని తెలుపడమైనది.

## తుప్పు పట్టి అధ్వానంగా మారిన స్వర్ణముఖి బ్యారేజీ గేట్లు

**– మూడు మాత్రమే పనిచేస్తున్నాయన్న ఏఈ**

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ గేట్లు మూడు మాత్రమే పనిచేస్తున్నాయని వాకాడు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు.శనివారం వాకాడు మండల పరిషత్ కార్యాలయంలోని సాధారణ సర్వ సభ సమావేశంలో వాకాడు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ స్వర్ణముఖి బ్యారేజ్ గేట్లు మూడు మాత్రమే పనిచేస్తున్నాయని, మిగతా గేట్లన్నీ తుప్పు పట్టి ఉన్నాయని బ్యారేజీకి వరద ప్రవాహం ఉధృతమైతే బ్యారేజ్ గేట్లు మొరాయించడం తథ్యం అన్నారు, స్వర్ణముఖి నదిలో వరద ప్రవాహములో గేట్లు కొట్టుకుపోవాలి, లేదా వాకాడు దిగువ గ్రామం ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నదని స్వయానా సంబంధిత ఏఈ బ్యారేజీ దుస్థితిని గూర్చి సర్వసభ్య సమావేశంలో ప్రకటించడం గమనారకం. స్థానిక శాసనసభ్యులు, ఇరిగేషన్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలన్నారు.

## పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి : ప్రిన్సిపల్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు పరిశుభ్రత పై అవగాహన పెంచుకొని, ఆరోగ్యకర సమాజానికి దోహదపడాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.టి.నారాయణమ్మ పిలుపునిచ్చారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ శుద్ధ కళాశాల–సుందర కళాశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ టి నారాయణమ్మ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన తీసుకుని రావడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా ప్రతినెల ఎన్ఎస్ఎస్ విద్యార్థులుచే సమీప గ్రామంలోని కొన్ని ప్రాంతాలలో దత్తత తీసుకొని, అక్కడ ప్రజలకు పరిశుభ్రత ఆహారం పై అవగాహన కల్పిస్తున్నారని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అధికారిణి డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం ముడిపడి ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారిణి డా.దివ్యవాణి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే మంచి ఆలోచనలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డా. సుజాతమ్మ, డా.మల్లేశ్వరి దేవి, డా.జయశ్రీ, డా.శిరీష, డా.వసుధ, డా. కె.పి. పద్మజ, డా.నాగ పద్మ, డా.జ్ఞాన ప్రసూన, డా.విజయ, డా.లక్ష్మి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు నామినేటెడ్ పోస్ట్ పై చట్టం ప్రతిపాదన హర్షణీయం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఆల యాలలో ఏర్పాటు చేస్తే ఆలయ కమిటీ నిర్మాణాలలో విశ్వబ్రాహ్మ ణులకు అవకాశం కల్పిస్తూ చట్టం చేయాలని ప్రతిపాదించడం హర్షణీయమని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. గర్భాలయ మూలమూర్తితో సహా ప్రతిష్టాపనా యంత్ర సహిత దేవాలయ నిర్మాణంలో ప్రధాన భుమిక పోషించే విశ్వబ్రాహ్మణులను ప్రాతిపదికగా తీసుకొని వారి సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ అసెంబ్లీలో నామినేటెడ్ పోస్టులు చట్టానికై ప్రతిపాదించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తూ ఆలయ కమిటీలలో విశ్వబ్రాహ్మణులకు అవకాశం కల్పించి వారి అభ్యున్నతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమాన్ని గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కృష్ణవంశీ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**– జిల్లా పంచాయితీ అధికారిణి డి. సుశీల దేవి**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి సచివాలయాన్ని శనివారం జిల్లా పంచాయితీ అధికారిణి డి. సుశీల దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. స్వర్ణ పంచాయతీ, అపార్ ఆధార్‌లో భాగంగా ఓజిలి సచివాలయమును సందర్శించారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలిస్తూ శాఖల వారీగా సిబ్బంది పనితీరును పరిశీలించారు. సచివాలయంలో సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సచి వాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే సమయపాలన పాటించాన్నారు. హాజరు పట్టిక, రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో సచివాలయ సిబ్బంది ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి యం.రేణుక, సంధ్య, సీనియర్ సహాయకులు కె.రవీంద్రబాబు, రవి,సచివాలయం సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని నడిరోడ్డులో ఉరితీయాలి




**వి.కోట, మేజర్‌న్యూస్:** వి. కోటలో ఐద్వా ఆధ్వర్యంలో శనివారం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి భువనేశ్వరి మాట్లాడుతూ కలకతా ట్రైనీ డాక్టర్ ఘటన మరవకముందే విశాఖలో న్యాయ విద్యార్థినిపై జరిగిన దాడి మహిళలకు రక్షణ లేదని అర్థమవుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటనలకు పరిమితమవుతుంది కానీ ఆచరణలో ఏమాత్రం విచారణ జరపకుండా, శిక్షలు పడకుండా కొమ్ము కాస్తోందదని విమర్శించారు. హెూమ్ శాఖ మంత్రి ఒక మహిళాగా ఉన్నప్పటికీ మహిళలకు ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలకు, విద్యార్థులకు, చిన్నారులకు రక్షణ కల్పించాలని, మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చెయ్యాలని, మద్యం మత్తు పదార్థాలను నియంత్రించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా నిందితులను కఠినంగా శిక్షించాలని, విశాఖ నిందితులను శిక్షించి న్యాయ విద్యార్థినికి న్యాయం చేయాలని, ఇంటర్నెట్‌లో అస్లీల చిత్రాలను బంద్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు అనిత, శ్యామల, జీవితాలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ థామస్‌కు మంత్రి సన్మానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నూతనంగా నియమింపబడిన ప్రభుత్వ విప్ డాక్టర్ వివిఎం థామస్ కు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఘనంగా సన్మానించారు. విజయవాడ జిఆర్‌టి గ్రాండ్ నందు నూతనంగా నియమింపబడిన ప్రభుత్వ ఛీఫ్‌విప్, విప్‌లకు సత్కార సభను పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ నిర్వహించారు. సత్కార సభలో మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు, విప్ థామస్‌ను సత్కరించారు.



## తక్కువ ధరకే అందరికీ నాణ్యమైన వైద్యం



**శాంతిపురం, మేజర్ న్యూస్:** తక్కువ ధరకే అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని అందించాలనే లక్ష్యంతో పట్టణంలో నూతన బిఆర్‌డి క్లినిక్ ని ప్రారంభించినట్లు డా. బి.ఆర్ సురేష్ బాబు తెలిపారు. ఆదివారం నుండి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు క్లినిక్ ఉంటుందని తెలిపారు. ఈ క్లినిక్ నందు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, కడుపు నొప్పి, షుగర్ పరీక్షలు, సంతానం లేని వారికి ప్రత్యేక చికిత్స, నెలసరి సమస్యలు, ఐయుఐ, సాధారణ కాన్పులు, నొప్పి లేని కాన్పులు, చెవి, ముక్కు, గొంతు కు సంబందించిన వ్యాధులు, చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని కేసులకు చూడబడును. అంతేకాకుండా ల్యాబ్, గర్భిణీలకు సంబందించిన అన్ని స్కాన్లు, ఫార్మసీ సౌకర్యం కలదు. ఈ క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా బి.ఆర్.డి క్లినిక్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నకు 250 మంది పైగా వచ్చారని తెలిపారు. ఈ క్లినిక్ ప్రారంభోత్సవానికి ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు , డా. హరిత ( గర్భకోశ వ్యాధి నిపుణులు ), డా. భవాని, డా. హేమంత్ నాయుడు, డా. దిలీప్ కుమార్ రెడ్డి, టీడీపీ, నాయకులు జడ్పిటిసి శ్రీనివాసులు మాజీ రెస్కో చైర్మన్ చక్రపాణి రెడ్డి ఎక్స్ ఎంపీపీ లు వెంకటేష్ పుష్ప మాజీ జెడ్పిటిసి శకుంతల మురళీమోహన్ రెడ్డి విజయ్ కుమార్ వెంకటాద్రి నాయుడు విజయరామిరెడ్డి ఉయ్యాల జయరాం రెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ మాజీ సిడిసిఎంఎస్ చైర్మన్ ఎన్ శ్యామరాజు నాగభూషణ్ రెడ్డి జగన్నాథం బాబు రమణ బాబు రాజారాం కె చంద్రారెడ్డి జనసేన నాయకులు, యూత్ పాల్గొన్నారని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని గూడూరుపల్లి సమీపంలో టిడ్కో ఇండ్లు దగ్గర ఆదివారం భారత స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం హెల్త్ ఎడ్యుకేషనల్, చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో పి ఈ ఎస్ హాస్పిటల్ కుప్పం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ ఫౌండర్, ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ తెలిపారు. ఈ సదవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రజలుసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా శ్రీమన్నారాయణీయం సహస్ర గళార్చన

### భక్తుల స్తోత్ర సమర్పణతో పులకించిన సప్తగిరులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని ఆస్థాన మండపం వేదికగా శ్రీమన్నారాయణ భక్తబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమన్నారాయణీయం సహస్ర గళార్చన కార్యక్రమంతో సప్తగిరులు పులకించాయి. ఉదయం పదిన్నర గంటలకు మొదలైన కార్యక్రమం సాయంత్రం ఆర గంటల వరకు నిరాటకంగా కొనసాగింది. 1036 శ్లోకాలతో కూడిన శ్రీమన్నారయణీయం కేరళ రాష్ట్రంలో సుప్రభాత పారాయణగా ప్రాచుర్యంలో ఉంది. తమిళనాడులోనూ ఈ పారాయణ చేస్తోన్న భక్తులు అనేకమంది ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా శ్రీవారి సన్నిధిలో ఈ పారాయణం ఏర్పాటు చేశారు. సుమారు 1200 మందికి పైగా సాధకులు స్తోత్ర సమర్పణ చేశారు. అగ్రేపశ్యామి, సాంద్రాయనం బృందాలు గత రెండేళ్లుగా ఈ పారాయణంపై సాధకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వచ్చాయి. శ్రీమన్నారాయణీయ పారాయణం అభ్యసించిన వారంతా తిరుమల క్షేత్రంలో గళార్చనలో పాల్గొని నృసింహ భజన, హనుమాన్‌చాలీసా, జయజనార్దన భజన, గోవిందనామాలు, రాధేభజన, పంచరత్న స్తోత్రాలను పారాయణం చేశారు. టీటీడీ అడిషినల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీమన్నారాయణీయ సహస్ర గళార్చనలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహిండచం సాధారణ విషయం కాదని, ఇందుకు కృషి చేసిన అరుణ, టీటీడీ డీఈ చంద్రశేఖర్‌లను అభినందించారు. మనుషులకు మానసిక దృఢత్వం చాలా అవసరమని చెప్పారు. ఇలాంటి సామూహిక పారాయణం వల్ల మనకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందని తెలియజేశారు.



# అరవపాలెం రోడ్డులో అదమరిస్తే ఆసుపత్రిపాలే..!

### అడుగుకో గుంత.. ప్రయాణమంటే చింత

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:**

గడచిన ఐదేళ్లలో గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. అడుగుకో గుంత ఏర్పడ్డాయి. వాటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయకపోవడంతో ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. దీనికి ఉదాహరణే ఎన్డి రోడ్డు నుండి అరవపాలెం మీదుగా దరఖాస్తు వరకు సుమారు 5 కిలో మీటర్లు పొడవునా రోడ్డు గుంతలమయమైంది. ఈ రోడ్డుపై ప్రయాణించే సమయంలో ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. రాత్రి సమయంలో అయితే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిందే. చిట్టమూరు మండలంలోని మేజర్ పంచాయతీ అరవపాళెంలో ఐదు మజరా గ్రామాలకు ప్రధాన రహదారి ఇది. ఈ రోడ్డు మార్గం ద్వారా నిత్యం విద్యార్థులు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, ప్రజలు వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. మిచాంగ్ తుఫాను సందర్భంగా గతంలో ఎన్నడూ లేనంతగా వరదలు పొంగి ప్రవహించడంతో ఈ రోడ్డు పూర్తిగా ధ్వంసమై, గుంతలు మయంగా తయారయింది. గుంతలమయమైన రోడ్డులో ప్రయాణంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాహనదారులు, ఆయా ప్రాంతాలకు చెందిన వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి అణువుగా త్వరితగతిన పనులు పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.



# క్రీడారంగం అభివృద్ధి సీఎం అజెండా

### శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ క్రీడారంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధే చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన అజెండా అని, ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ఆయన ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. రేణిగుంటలోని జెడ్పీ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అండర్-19 జూడో ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం శాప్ ఛైర్మన్ రవినాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అంతర్జాతీయస్థాయిలో మన క్రీడాకారులు రాణించాలనేది సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల సంకల్పమన్నారు. ప్రభుత్వాలు మారినా క్రీడాప్రోత్సాహకాలు మారకూడదని, దానివల్ల క్రీడాకారులు వెనకబడిపోతారని, దిశానిర్దేశం చేసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. గత వైసీపీ ప్రభుత్వం క్రీడారంగంలో చేసిన ఘోర తప్పిదాలను సరిచేసుకుంటూ ఏపీ క్రీడారంగాన్ని అభివృద్ధి చేసేందుకు శాప్ కృషి చేస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.12.70 కోట్ల క్రీడాప్రోత్సాహకాలను విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు.

**దేశంలోనే ఏపీ స్పోర్ట్స్ పాలసీ...** దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని, అనేక అధ్యయనాల అనంతరం ఏపీ కేబినెట్‌లో స్పోర్ట్స్ పాలసీని సీఎం ఆమోదించారని వివరించారు. క్రీడారంగంలో ముందంజలో ఉన్న హర్యానా, గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాలను సైతం తలదన్నేలా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఇటీవల ఏపీకి విచ్చేసిన కేంద్ర క్రీడాశాఖ సహాయమంత్రి రక్షా నిఖిల్ ఖడ్సే కూడా ఏపీ స్పోర్ట్స్ పాలసీ పట్ల హర్షం వ్యక్తం చేశారన్నారు. ఉద్యోగ కల్పనలో స్పోర్ట్స్‌కోటా 2శాతం నుంచి 3శాతానికి పెంపు, నేషనల్స్‌లో మెడల్స్ గెలిచిన క్రీడాకారులకు యూనిఫాం ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంటు, కోచ్‌లుగా వారికి 50శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు.

**క్రీడల పట్ల మంత్రి లోకేశ్ దృష్టి..** దేశంలోనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైక విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ అని, స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులను క్రీడలపై మొగ్గు చూపేలా ప్రతీ స్కూల్‌కు ఆటస్థలం ఉండాలని జీవో జారీ చేశారన్నారు. లోకేశ్ ఆదేశాలతో ఇప్పటికే నాణ్యమైన క్రీడాసామగ్రిని క్రీడాకారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముందు శాప్ ఛైర్మన్‌ను స్థానిక నాయకులు, విద్యాశాఖ అధికారులు, స్పోర్ట్స్ అసోసియేషన్ల నిర్వాహకులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ సయ్యద్‌సాహెబ్, డీఐఈఓ విశ్వనాథ్, డీవైఈఓ బాలాజీ, హెచ్ఎం విష్ణువర్ధన్, ప్రతాప్‌రెడ్డి, జయరామయ్య పాల్గొన్నారు.

# పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### టీటీడీ ఈఓ శ్యామల రావు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి ఈవో శ్యామల రావు తెలిపారు. తిరుచానూరులోని పసుపు మండపం నుంచి పుష్కరిణి, ఆలయ వీధుల్లో తిరుపతి టిటిడి జేఈవో వీరబ్రహ్మం, సివీఎస్వో శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తదితర అధికారులతో కలిసి శనివారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈఓ మాట్లాడుతూ నవంబర్ 28 నుంచి డిసెంబరు 6వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని, అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. చలువపందిళ్లు, రంగోలీలు, క్యూలైన్లు, బారీకేడ్లు తదితర ఇంజినీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అలంకరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పిఏ సిస్టమ్, ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కళాబృందాలతో ఆకర్షణీయంగా ఉండేలా ప్రదర్శనలు చేపట్టాలని సూచించారు. భక్తులను ఆకట్టుకునేలా తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి, శిల్పారామం, తిరుచానూరులోని ఆస్థాన మండపంలో ధార్మిక, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారపు తోటలో పుష్పప్రదర్శనశాలతో పాటు ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు చేపట్టాలని ఈఓ సూచించారు. బ్రహ్మోత్సవాల రోజులతో పాటు పంచమితీర్థం నాడు మెరుగ్గా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, తోళప్ప గార్డెన్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను సంప్రదాయబద్ధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో టీటీడీ ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, ఎఫ్ఏ సీఏవో బాలాజీ, ఎస్ఇ (ఎలక్ట్రికల్స్) వేంకటేశ్వర్లు, ట్రాన్స్‌పోర్టు జిఎం శేషారెడ్డి, ఆలయ డిప్యూటీ ఈఓ గోవింద రాజన్, తదితర అధికారులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## రాజులకండి గ్రామంలో పారిశుద్ధ్య పనులు పరిశీలన



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కెవిబి. పేట గ్రామ పంచాయతీ, రాజుల కండ్రి దళితవాడలో పారిశుద్ధ అధ్వానంగా ఉందని గ్రామస్థుల ఎంపీడీవో చంద్రమౌళికి ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించి గ్రామంలో ఉన్న వీధులలో ఉన్న మురికి కాలువని శుభ్రం చేసి పేడ దిబ్బలను పంచాయతి సిబ్బంది ద్వారా ట్రాక్టర్లు జె.సి.బి యంత్రములతో పూర్తిగా తొలగించి ఆర్.కె.వి.బి.పేట, ఇందిరాకాలనీ గ్రామాలలోను పారిశుద్ధ్య పనులు చేపట్టడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరిత రాయబారులు గ్రామసులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద కార్వేటి నగరం చెందిన భూపతి రాజు వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యం కుటుంబానికి ఆర్థిక సహాయం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం ఆర్ కే వి బి పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో మృతదేహానికి నివాళులు అర్పించి మట్టి ఖర్చులకు గాను బాధిత కుటుంబానికి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయంగా గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున నాయకులు అన్నారెడ్డి హేమంత్ కుమార్ రెడ్డి, అన్నారెడ్డి రమేష్ రెడ్డి,సతీష్ రెడ్డి మరియు ఢిల్లీ బాబు రెడ్డి అందించడం జరిగింది. బాధిత కుటుంబానికి అండగా తెలుగుదేశం కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం రవికి సన్మానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వన్నెకుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన శ్రీకాళహస్తి పట్టణం మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మిన్నల్ రవిని శ్రీకాళహస్తి క్రైస్తవ ఐక్య ప్రబోధకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రైస్తవ ఐక్య ప్రబోధకులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేయాలనే తపన ఉన్న వ్యక్తి ప్రతి ఒక్కరుని ప్రేమతో ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తున్న మిన్నల్ రవికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి రావడం చాలా సంతోషమని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేట బాలాజీ రెడ్డి, దొరైరాజ్ రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, మునిరాజు యాదవ్, యాదగిరి, గోపాల్, పాస్టర్లు సుందర్ రాజ్, గుడార్ మధు, కొండయ్య సామ్ పాల్, రవి డానియల్, రాజేంద్ర పాస్టర్లు పాల్గొన్నారు.

## పట్టణంలో కాంగ్రెస్ నేతల సంబరాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జార్ఖండ్ రాష్ట్రం ఎన్నికలు ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం కేరళ రాష్ట్ర వాయనాడులో ప్రియాంక గాంధీ అత్యంత భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయాన్ని ప్రజలు విజయమని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ విజయపరంపర ప్రారంభమవుతుందని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉద్దేశించి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాని. కరీముల్లా. నవీన్, ఆంటోనీ. ముని రాజా. తిరుపాల్. చందు. మారి. సంతోష్. అరుణ్. శంకర్. రఫీ. ఆన్సర్. తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనానికి శ్రీవారి మెట్టు నడక మార్గంలో వెళ్లే భక్తులకు శనివారం శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించారు. శ్రీవారి భక్తులను దృష్టిలో ఉంచుకొని తిరుపతికి చెందిన డి.ఆర్.ఎల్ చారిటిబుల్ ట్రస్ట్ చైర్మెన్ కొల్లి రఘురామిరెడ్డి ఆలయ నిర్వహకులు ఆద్వర్యంలో అన్నదనం చేపట్టారు. అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని, నడిచి వెళ్లే భక్తులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉండాలి కొల్లి రఘురామిరెడ్డి తెలిపారు.

# అంగన్వాడీ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఐసిడిఎస్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రాల పనిచేస్తున్న సిబ్బంది శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు ప్రతి పిల్లవానికి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తూ వారి పురోభివృద్ధికి దోహదపడాలని, ప్రభుత్వం ద్వారా అందించే ప్రతి సదుపాయాలు అన్నీ పిల్లలకు కచ్చితంగా అందించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అన్నది ప్రతి పిల్లవాని భవిష్యత్తుకు పునాది వేసే తొలి మెట్టు అని, ప్రతి పిల్లవాని స్థాయి పట్ల అవగాహనతో వివిధ రకాల ఆట వస్తువులతో, కథలతో తెలుగు మరియు ఆంగ్ల పదాలను పరిచయం చేయాలని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి అంగనవాడి కేంద్రంలోని పిల్లలకు ఐదేళ్లు పాటు మంచి విద్యాబుద్ధులను, వారికి ఆసక్తిగల అంశాల పట్ల ప్రత్యేకంగా ప్రోత్సహిస్తూ విద్యను అభ్యసించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ చెంగల్ రాజు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నందు పిల్లల యొక్క వ్యక్తిత్వాన్ని, వారు చూపే ఆసక్తిని గమనిస్తూ ఎప్పటికప్పుడు పిల్లలకు విద్యను అందించాలని అనేక మెలకువలను తెలిపారు.అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు తెలుగు ఆంగ్లంలోపదాలు పరిచయం, గుర్తించడం వంకే అంశాల మీద వివిధ రకాల పద్ధతులను తెలిపారు. రిసోర్స్



పర్సన్ రాబర్ట్ మాట్లాడుతూ.. ప్రతి అంగన్వాడి కేంద్రంలో పిల్లలు చాలా చురుకుదనంతో ఉంటారని, వారికి తగిన విధంగా గణితంలో అంకెలను పరిచయం చేస్తూ, గుర్తిస్తూ వివిధ ఆట పద్ధతులను అనుసరిస్తూ పిల్లలకు తెలిపినచో త్వరగా నేర్చుకోగలుగుతారని తెలిపారు. సీఐ హనుమంతప్ప మాట్లాడుతూ సమాజంలో నేడు జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, పిల్లలు, మహిళల పట్ల జరుగుతున్న అగత్యాలను ఎలా ఎదుర్కొనాలి ,అనేక అంశాలను తెలుపుతూ.. అనుచిత వ్యక్తులు పట్ల జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర సమయంలో వ్యక్తిగత రక్షణ కొరకు 100 నెంబర్‌కు పోలీసు వారికి సమాచారం ఇచ్చినట్లయితే పోలీసు రక్షణ వ్యవస్థ మీకు తోడుగా ఉంటుందని తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, చట్టాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మసలుకోవాలి తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఇందిరా శ్యామిలి, సీఆర్పీలు. గణేష్ కార్తవ రాయన్ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి విద్యానికేతన్ లో మాక్ పోలింగ్

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక ఒకటో పట్టణము గల సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దయాకర్ విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించేందుకు ఓవరాల్ డెవలప్మెంట్ ఆఫ్ స్టూడెంట్ లో భాగంగా శనివారం మా పాఠశాల యొక్క ఎస్పీఎల్, ఏఎస్పీల్‌ను



ఎన్నికలు నిర్వహించి ఎన్నుకోవడం జరిగింది. విద్యార్థులకు చదువు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించి భారతదేశంలో ఎన్నికలు ఏవిధంగాజరుగుతాయి. ప్రజాప్రతినిధులను ఏ విధంగా ఎంచుకుంటారు అనే విషయం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ యొక్క ఎన్నికలు నిర్వహించామన్నారు. పాఠశాల నందు గల పదవ తరగతి, తొమ్మిదవ తరగతి విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు అందరూ ఓటింగ్ లో పాల్గొని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారతదేశ ప్రజాస్వామ్యంలో దేశంలో ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించుటకు సహకరిస్తున్నటువంటి పాఠశాల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు యాజమాన్యానికి విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా సామాజిక అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున బాలకృష్ణ, సాహితీ భానుప్రియ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో సినీ నిర్మాత ఆదిత్య రామ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, తెలంగాణ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, సినీ నటుడు రాజా గౌతమ్ లు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.






## శ్రీకాళహస్తిలో బిజెపి సంబరాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి బిజెపి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లోను గత మాసంలో జరిగిన ఎన్నికలలో జార?ండ్, మహారాష్ట్రంలలో అత్యధిక ఓటింగు శాతం సాధించి మహారాష్ట్రంలో భారీ ఆధిక్యాన్ని సంపాదించారు. దేశం కోసం ధర్మం కోసం కృషి చేస్తున్నా బీజేపీని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు ఆదరిస్తున్నారని కోలా ఆనంద్ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర సభ్యులు కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కూనాటి నాగరాజు, వేడం కృష్ణయ్య, సీనియర్ నాయకులు అబ్బూరి పుల్లయ్య నాయుడు, కోలా గోవర్ధన్, జీవి అమర్నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, పెరూబోయిన ధర్మయ్య, చొక్కాని రవిచంద్ర, సజ్జల హరీష్, తానికొండ్ల భరత్ నాయుడు, ఆర్. హరీష్‌రెడ్డి, సూర బిందు కుమార్, టి. చెంగల్రాయరెడ్డి, షేక్ షాధిక్ బాషా, రాజనాల, ధనుష్, నాని, గిరిధర్ సాయి, చైతన్య, పేట సుబ్రమణ్యం, హరీష్, తులసి, పోలూరు మధు రెడ్డి, సిద్ధూ, ప్రదీప్, డిల్లీ, శివా, సుధాకర్ పాల్గొన్నారు.

# అసెంబ్లీలో విశ్వకర్మ బ్రాహ్మణుల గురించి ప్రస్తావించడం హర్షనీయం

-స్వర్ణాంధ్ర విశ్వకర్మ,విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :** స్వతంత్ర భారతదేశ చరిత్రలో రాష్ట్ర అసెంబ్లీలో మొట్టమొదటిసారిగా విశ్వకర్మ బ్రాహ్మణుల గురించి.. జనసేన విశాఖపట్నం సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు గుంటి కోవెల తిరుమల ఆచారి అన్నారు. శనివారం స్థానిక ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రతి ఆలయ కమిటీ లో విశ్వకర్మ బ్రాహ్మణులకు స్థానం కల్పించాల్సిందిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరడం అభినందనీయమన్నారు.ప్రతి ఆలయ నిర్మాణంలో విశ్వకర్మ బ్రాహ్మణుల పాత్ర ముఖ్యమని,గుడి నిర్మాణంలో అలాగే విగ్రహ ప్రతిష్ట లో కూడా తరతరాలుగా విశ్వకర్మ బ్రాహ్మణుల చేతులు మీదుగానే కార్యక్రమం జరగడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఇది గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టిటిడి పాలకమండలిలో సభ్యుడిగా ప్రఖ్యాత శిల్పి,యాదాద్రి పునర్నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించిన ఆనంద్ సాయిని నియమించడం గొప్ప విషయం అన్నారు.అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రస్తావించిన ప్రతి దేవాలయ కమిటీలో విశ్వకర్మ బ్రాహ్మణులకు అవకాశం కల్పించే విధంగా జీవో తీసుకురావాలని,దీనికి కూటమి ఎమ్మెల్యేలందరూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం సభ్యులు ఎన్నికపాటి రామచంద్ర ఆచారి,తిరుపతి నగర అధ్యక్షుడు శ్రీమంతుల రామయ్య ఆచారి,ప్రసాద్ ఆచారి,కుప్పలింగాచారి,మురళి ఆచారి,నాగార్జున రావు, మోహనాచారి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలు,పెయిడ్ హాలిడేస్ అనుమతిని ఆహ్వానిస్తున్నాం

## -ఏపీఇసిఇఏ జి-3045 హర్షం



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :** ఎస్పీడీసీఎల్ పరిధిలో ఏళ్ల తరబడి 24/7 సేవలందిస్తున్న విద్యుత్ ఉద్యోగులకు కారుణ్య నియామకాలు, అలాగే పెయిడ్ హాలిడేస్ అనుమతి ఇస్తూ సంస్థ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జి-3045 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ అన్నారు.వందలాదిమంది కార్మికులకు న్యాయం చేసే దిశగా ఎస్పీడీసీఎల్ ఆర్డర్ 529/24 అనుమతి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావును ఆయన కార్యాలయం నందు కలిసి..డిసెంబర్లో జరిగే హెచ్ఆర్ కమిటీ సమావేశంలో అన్ని రకాల విద్యుత్ సంస్థల సీఎండీలు,అన్ని యూనియన్ లతో పాటు,ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జి-3045 యూనియన్ కూడా ఆహ్వానించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని మాట ఇచ్చి మోసం చేసింది.2024 ఎన్నికలకు ముందు యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ థర్మల్ కేంద్రం ఆర్టిపి కేంద్రంగా విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.డిసెంబర్ లో జరిగే హెచ్ఆర్ కమిటీ సమావేశంలో టిడిపి ప్రభుత్వంలో విద్యుత్ కార్మికుల రెగ్యులరైజేషన్కు వేసిన కమిటీ నివేదిక 2-6-2014 ను పరిశీలించాలని,పిఆర్సి 22 విద్యుత్ కార్మికుల అరియర్స్ బకాయిలు చెల్లించాలని,కార్మిచట్టాలను గౌరవించి కాంట్రాక్టు వ్యవస్థ రద్దు చేసి రెగ్యులరైజ్ చేయాలని,సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,విద్యుత్ కార్మికులకు సర్వీస్ ఇన్సెంటివ్ ఇవ్వాలని,ప్రమాద బీమా అలాగే కుటుంబ హెల్త్ పాలసీ అమలు చేయాలని,విద్యుత్ కార్మికులకు రిటైర్డ్ బెనిఫిట్ 20 లక్షలు,అదేవిధంగా విద్యుత్ కార్మికులకు ప్రమోషన్లు తదితర వాటిపై హెచ్ఆర్ మీటింగ్ లో చర్చించాలని సిఎండికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జి-3045 యూనియన్ తిరుపతి అధ్యక్షుడు గుణ,వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు,జాయింట్ సెక్రెటరీ చంద్ర పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కార్యక్రమం

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వైద్య ఆరోగ్యశాఖ, ఐ.సి.డియస్ సంయుక్త ఆద్వర్యం లో మండల పరిషత్ అభివృద్ధి అధి కారి వారి సమావేశ హాలు లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అథితు లుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధవి హాజరైనారు. ఈ సందర్బంగా ఆవిడ మాట్లాడుతూ ప్రభుత్వం వారు తల్లిబిడ్డ ఆరోగ్యరక్షణ కై ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని వాటిని అంగన్ వాడి కార్యకర్తలు,ఏయన్.యం లు,యం.యల్. హెచ్.పి లు,ఆశ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ తల్లిబిడ్డల



ఆరోగ్య రక్షణ కై ప్రభుత్వం వారు తల్లి గర్భందాల్చినప్పటి నుండి వారికి ఇచ్చే టీకాలు,హైరిస్క్ ప్రెగ్నెసీలను గుర్తించడం,క్రమం తప్పకుండా గర్భవతుల ఆరోగ్య పరిరక్షణ,గర్భవతులలో రక్తహీనత లేకుండా చూడటం,దోమల ద్వారా వచ్చే వ్యాధులను గురించి ,ప్రధాన మంత్రి మాతృత్వ యోజన వంటి కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది.అలాగే అంగన్ వాడి సూపర్ వైజర్లు రమాదేవి సులోచనాలు మాట్లాడుతూ అంగన్ వాడిలు,వైద్య ఆరోగ్య సిబ్బంది సంయుక్తముగా ఈ కార్యక్రమాలు చేయాలని,గర్భవతులకు,పిల్లలకు ఇచ్చే బాలామృతం గురించి తెలియజేశారు.అలాగే గ్రామాలలో బాల్య వివాహాల పై దృష్టి సారించాలని,బాలకార్మికులపై దృష్టి సారించాలని వారు తెలియజేశారు.గ్రామాలలో ఏర్పాటు చేసే 104 సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని,ప్రస్తుతం ప్రతి గ్రామపంచాయతీలలో ఆశ కార్యకర్తలు,ఏయన్.యం లు,యం.యల్.హెచ్.పి అందుబాటులో ఉన్నారని,ఆరోగ్యవిషయాలు ఎప్పటికప్పుడు వారిదృష్టికి తీసుకొని వెళ్ళాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండలం లోని అంగన్ వాడి కార్యకర్తలు,యం.యల్.హెచ్.పి లు,ఏ.యన్.యం లు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చెంచు కుమార్

**ఓజిలి, మేజర్ న్యూస్:** చదువుపై ఆయనకు అపారమైన శ్రద్ధ. పుస్తకాల్లో ఉన్నది పిల్లలతో బట్టీ పట్టించే రకం కాదాయన. సృజనాత్మకతకు సాంకేతికతను జోడించి సాంఘిక శాస్త్రంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆ మాస్టారు విశేష సేవలకు గాను విద్యారంగంలో ఉత్తమ సేవలు అందించినందుకుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం దక్కించుకోనున్నారు. ఆయన పాఠాలు బోధిస్తే విద్యార్థులకు పదికాలాల పాటు గుర్తుండిపోతుంది. పాఠాలు చెప్పడంలోని ఆ నైపుణ్యమే ఆయన్ని అత్యున్నతంగా నిలిపింది. సృజనాత్మకతకు సాంకేతికతను జోడించి సాంఘిక శాస్త్రంలో అద్భుతాలు సృష్టిస్తున్నారు.ఓజిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా బోధిస్తున్న కోడిపిల్ల చెంచు కుమార్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారు. 24వ తేదీ విజయనగరంలో జరుగనున్న రాష్ట్రస్థాయి సాంఘిక శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి అధికారుల మధ్య "రాష్ట్ర ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ అవార్డు - 2024" ను అందుకోనున్నారు. సాంఘిక శాస్త్రానికి చేసినటువంటి అమూల్యమైనటువంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటించినట్లు ఆంధ్రప్రదేశ్ సోషల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణారెడ్డి మరియు సోషల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ సంయుక్తంగా ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేశారు. జిల్లాస్థాయిలోనూ రాష్ట్రస్థాయిలోనూ అనేక రకమైనటువంటి విద్యాపరమైనటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం, విద్యాపరమైన ఆర్టికల్స్ రాయడం, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, వినూత్నమైన బోధనా పద్ధతులను అనుసరించడం విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేలా అనేక కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేయడం ద్వారా ఈ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా అనేక మంది ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు గ్రామస్తులు విద్యార్థులు చెంచు కుమార్ ను అభినందించారు. ఈ అవార్డు ద్వారా మరింత బాధ్యత పెరిగిందని చెంచు కుమార్ తెలియజేశారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన చెంచు కుమార్ ను ఉపాధ్యాయులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకోవడం ఓజిలి మండలానికి గర్వకారణం అని వీరి స్ఫూర్తితో మండలంలోని ఇంకా చాలామంది ఉద్యోగులు వారి ఉన్నత సేవలతో ఇటువంటి ఎన్నెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.





ANDHRA PRADESH SOCIAL STUDIES TEACHERS' FORUM
STATE BEST SOCIAL STUDIES TEACHER AWARD
CERTIFICATE
OF APPRECIATION
This certificate is presented to
Sri. KODIPILLA CHENCHUR KUMAR, S.A(S.S)
working in ZPH School, Ozili Village, Ozili Mandal, TIRUPATI District, for his outstanding performance, sheer determination and dedication towards APSSTF in Social Studies . This certificate is presented on the occasion of Social Studies Day ( Day of Constitution - November - 26) on 24th November, 2024 held in Vizianagaram.

# ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

– ప్రత్యేక సలహాదారు దామోదర్ రెడ్డి



**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని ఆగిన పనులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల పరిషత్ ప్రత్యేక సలహాదారుడు కొడవలూరు దామోదర్ రెడ్డి అధికారులను కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోని స్త్రీ శక్తి భవనంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో మండలంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పనులపై సమీక్ష ఎప్పటికప్పుడు అధికారులతో కలెక్టర్ పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ మండలసై అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తిగా ఉందన్నారు, ఇటీవల కలెక్టర్ జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ స్పందన బాగుందన్నారు, మండల స్థాయి అధికారులు తీరు మార్చుకోవాలన్నారు, వాకాడు మండలంలోని బాలిరెడ్డిపాలెం ఆసుపత్రి శిధిల వ్యవస్థలో ఉందని వెంటనే ప్రత్యామ్నాయంగా మరమ్మతులు చేసే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు, గత సంవత్సరం జరిగిన తుఫాను తాకిడికి గండులు పడ్డాయని, నదిలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం తొందరగా చేపట్టాలన్ని ప్రభుత్వాన్ని ఆయన కోరారు, తీర ప్రాంత గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఆగిన రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వ అధికారులు ను కోరారు. జమీన్ కొత్తపాలెం గ్రామపంచాయతీలో దుర్వినియోగం అయిన వెలుగు సొమ్మును రికవరీ చేయాలని జమీన్ కొత్తపాలెం ఉపసర్పంచి మారం రెడ్డి కిరణ్ రెడ్డి కోరారు. త్వరలోనే రికవరీ చేస్తామని వెలుగు సిబ్బంది పేర్కొన్నారు.ఈ సర్వసభ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలపై ప్రసంగించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, జడ్పిటిసి సభ్యులు రామకృష్ణ, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వి వెంకటరమణయ్య , ఎంపీటీసీ సభ్యులు పి. కృష్ణారెడ్డి, గిరి, కరుణాకర్, సర్పంచులు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, బండి వెంకట రత్నమ్మ, పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బూధనం వెంకటరత్నం, మల్లాపు నాగరాజు, శంకరమ్మ, పుల్లమ్మ, మండల స్థాయి అధికారులుసిబ్బంది తదితరులు ఉన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** సత్యవేడు వేదికగా డిసెంబర్ 1. 2 తేదీలలో జరిగే సిపిఎం తిరుపతి జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం పుచ్చలపల్లి సుందరయ్య భవన్ శనివారం సీపీఎం జిల్లా మహా సభలు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వందవాసి నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాల విధానాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. పాలక ప్రభుత్వాలు వైఫల్యాన్ని ఎండగట్టేందుకు జిల్లా మహాసభల వేదికగా భవిష్యత్తు పోరాటాలు కార్యాచరణను సిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ముఖ్య నాయకులు కూడా సభలకు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్, గంధం మణి, పెనగడం గురవయ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.